TIMES OF VARTHA (30-07-24)FF_times of varha main (13-2).qxd 7/30/2024 5:57 AM Page 1

# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | మంగళవారం, 30 - జూలై - 2024 | సంపుటి : 16 | సంచిక : 07 | పేజీలు 06 | వెల : 6/-

## రెండో విడత
# రుణ మాఫీ నేడు!

- లక్ష-లక్షన్నర మధ్య ఉన్న మొత్తాలు మాఫీ
- ఏడు లక్షల మంది రైతులకు ప్రయోజనం
- వీరి ఖాతాలకు రూ.6,500 కోట్ల నగదు బదిలీ
- అసెంబ్లీలో చెక్కులు పంపిణీ చేయనున్న సీఎం
- జిల్లాల్లో కలెక్టర్ల ఆధ్వర్యంలో చెక్కుల పంపిణీ
- మధ్యాహ్నం 12 గంటల తర్వాత నిధులు జమ
- అసెంబ్లీలో చెక్కులు పంపిణీ చేయనున్న సీఎం



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రెండో విడత రుణమాఫీకి ముహూర్తం ఖరారైంది. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు రెండో విడత రుణమాఫీ నగదు బదిలీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభిస్తారు. అసెంబ్లీ ఆవరణలోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అదే సమయంలో వివిధ జిల్లా కలెక్టరేట్లలో ఆ జిల్లా కలెక్టర్లు రైతులకు చెక్కులు పంపిణీ చేస్తారు. లక్షన్నర లోపు బకాయిలు ఉన్న సుమారు 7 లక్షల మంది రైతులకు మంగళవారం రూ. 6,500 కోట్లు విడుదల చేయనున్నారు. లక్ష రూపాయల వరకు ఈ నెల 18 న రుణమాఫీ చేసిన ప్రభుత్వం... లక్షన్నర కేటగిరీలో ఉన్న రైతులకు ఈ నెలాఖరు లోపు రుణమాఫీ చేస్తామని అప్పుడే ప్రకటించింది. ఇందుకు అవసరమైన నిధుల సమీకరణ చేపట్టింది. ఈ నెల 15న జీవో నెంబరు- 567 జారీచేసే నాటికే రూ. 10 వేల కోట్లు సర్దుబాటు చేసింది. తొలి విడతలో 11.50 లక్షల మంది రైతులకు రూ. 6,099 కోట్లు విడుదల చేసింది. మిగిలిన నిధులకు తోడుగా ఈనెల 23 న రూ. 3 వేల కోట్లు రిజర్వు బ్యాంకు నుంచి అప్పు తీసుకుంది. దీంతో ఖజానాలో రూ. 7 వేల కోట్ల వరకు పోగయ్యాయి. రెండో విడతకు ఈ నిధులు సరిపోతాయనే

మిగతా 6లో..

# శ్రీశైలం ప్రాజెక్టు గేట్లు ఎత్తివేత



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

శ్రీశైలం ప్రాజెక్టులోకి భారీగా వరద జలాలు చేరుకోవడంతో సోమవారం ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ శాఖ అధికారులు మూడు గేట్లు ఎత్తి దిగువ నాగార్జునసాగర్‌కు నీటిని విడుదల చేశారు. కృష్ణా బేసిన్‌కు జూలై మాసంలో గతంలో ఎన్నడూ లేని విధంగా వరద పోటెత్తింది. కృష్ణా నదికి వచ్చిన మొదటి దఫా వరదలోనే శ్రీశైలం ప్రాజెక్టు నిండుకుండలా మారింది. సోమవారం సాయంత్రం ఎపి సాగునీటి శాఖ సిఇ కబీర్‌భాష, ఎస్ఈ రామచంద్రమూర్తి ప్రత్యేక పూజలు నిర్వహించి కృష్ణమ్మకు కుంకుమ, సారే సమర్పించి అనంతరం మూడు క్రస్ట్ గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదిలారు. 6, 7, 8 నంబర్ గేట్లను ఎత్తడం ద్వారా దిగువ నాగార్జునసాగర్‌కు 76 వేల క్యూసెక్కుల నీటిని వదిలారు. దీంతోపాటు ఎపి పవర్‌హౌస్ ద్వారా మరో 27 వేల క్యూసెక్కులు, తెలంగాణ ఎడమగట్టు జల విద్యుత్ కేంద్రం ద్వారా 35 వేల క్యూసెక్కుల చొప్పున నీరు దిగువ నాగార్జున సాగర్ వైపు వదులుతు న్నారు. శ్రీశైలం జలాశయానికి ఎగువ జూరాల ప్రాజెక్టుతో పాటు సుంకేసుల బ్యారేజీ ద్వారా నాలుగు లక్షల 52 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతుంది. జూరాల ప్రాజెక్టుకు ఎగువ నారాయణపూర్ నుంచి 3 లక్షల 15 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండడంతో జూరాల అధికారులు 43 గేట్లను ఎత్తి దిగువ శ్రీశైలం వరకు 288 వేల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. అదేవిధంగా జూరాల జల విద్యుత్ ఉత్పత్తి అనంతరం మరో 18 వేల క్యూసెక్కుల నీటిని శ్రీశైలం వైపు వదులుతున్నారు. తుంగభద్ర డ్యామ్ నుంచి సుంకేసుల బ్యారేజీకి లక్షా 51 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండడంతో

మిగతా 6లో..

## కేంద్రం అప్పులు
# @185 లక్షల కోట్లు

- ఈ ఆర్థిక సంవత్సరం చివరినాటికి 14 లక్షల కోట్లు పెరగొచ్చని అంచనా
- జీడీపీలో 56.8 శాతానికి సమానం లోక్‌సభలో కేంద్రప్రభుత్వం వెల్లడి
- కేంద్ర సర్కారుతో పోలిస్తే తెలంగాణ రాష్ట్రం అప్పులు తక్కువే




**న్యూఢిల్లీ :** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో విదేశీ రుణాలతో కలిపి కేంద్ర ప్రభుత్వ మొత్తం అప్పులు రూ. 185 లక్షల కోట్లకు చేరవచ్చని నరేంద్రమోదీ సర్కారు అంచనా వేసింది. ఇది స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)లో 56.8 శాతానికి సమానమని తెలిపింది. ఈ ఏడాది మార్చి నెలాఖరు నాటికి కేంద్ర ప్రభుత్వ మొత్తం అప్పు రూ. 171.78 లక్షల కోట్లుగా ఉన్నదని, ఇది జీడీపీలో 58.2 శాతానికి సమానమని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి సోమవారం లోక్‌సభలో వెల్లడించారు. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) వరల్డ్ ఔట్‌లుక్ అంచనాల ప్రకారం ఈ ఏడాది మార్చి చివరి నాటికి స్థిర ధరల వద్ద దేశ జీడీపీ 3.57 లక్షల డాలర్లకు (రూ. 2,98,91,859 కోట్లకు) చేరినట్టు తెలిపారు. స్థిర ధరల వద్ద ప్రైవేట్ తుది వినిమయ వ్యయం (పీఎఫ్‌సీఈ) వృద్ధి రేటు 2022-23 ఆర్థిక సంవత్సరంలో 6.8 శాతంగా, గత ఆర్థిక సంవత్సరంలో 4 శాతంగా ఉన్నది.

### తెలంగాణ అప్పులు నియంత్రణలోనే..

కేంద్రం నుంచి సాయం అందకపోయినా.. కొత్త రాష్ట్రమైనప్పటికీ రుణాలను పరిమితంగానే తీసుకొన్నది తెలంగాణ. జీఎస్డీపీతో పోలిస్తే అతి తక్కువ అప్పులు చేస్తున్న రాష్ట్రాల జాబితాలో తెలంగాణ ఉండటమే దీనికి నిదర్శనం. పెద్ద రాష్ట్రాల సూచీలో జీఎస్డీపీలో అప్పుల పరంగా తెలంగాణ కిందినుంచి ఐదో స్థానంలో ఉండగా, జీఎస్డీపీలో ఎక్కువ అప్పులు చేసిన రాష్ట్రాలుగా పశ్చిమబెంగాల్, రాజస్థాన్, బీహార్ తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి. తెలంగాణ జీఎస్డీపీ రూ. 14.64 లక్షల కోట్లు ఉండగా, ఇందులో అప్పుల వాటా 23.8 శాతం. ఇక, ఎఫ్ఆర్‌బీఎం చట్టం ప్రకారం కేంద్రప్రభుత్వం దేశ స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ)లో 40 శాతానికి మించి అప్పులు చేయకూడదు. కానీ, కేంద్రం అప్పులు జీడీపీలో 56 శాతానికి పైగా ఉన్నట్టు కేంద్ర ప్రభుత్వమే తెలిపింది. కేంద్రంతో పోల్చి చూసినా.. తెలంగాణ చేసిన అప్పుడు నియంత్రణలోనే ఉన్నాయని దీన్నిబట్టి అర్థమవుతున్నది. అయినప్పటికీ కేంద్రాన్ని పల్లెత్తు మాట అనని రేవంత్ సర్కారు.. అప్పులు పరిమితంగానే చేసినప్పటికీ గత బీఆర్ఎస్ సర్కారుపై విమర్శలు చేస్తుండటం గమనార్హం.

# 'పవర్' లొల్లి

- మంత్రి కోమటిరెడ్డి, జగదీశ్‌రెడ్డి మధ్య మాటల యుద్ధం
- హత్యలు, దొంగతనం కేసుల్లో జగదీశ్‌రెడ్డి ముద్దాయి : వెంకట్‌రెడ్డి
- నిరూపిస్తే ముక్కు నేలకు రాసి రాజీనామా చేస్తా..లేకుంటే సీఎం, కోమటిరెడ్డి చేస్తారా? : జగదీశ్‌రెడ్డి
- చెత్తగాళ్లు..చెత్తమాటలు అంటూ నోరుజారిన గుంతకండ్ల
- హౌజ్ కమిటీ వేయండి..నల్లగొండ ఎస్పీ నుంచి ఆధారాలు తెప్పించండి : వెంకట్‌రెడ్డి
- విచారణ కోరింది వాళ్లే..వద్దంటున్నది వాళ్లే
- విచారణ సాగితే వాళ్ల బండారం బట్టబయలు
- కొత్తజడ్జీని నియమిస్తాం : సీఎం రేవంత్‌రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

అసెంబ్లీ వేదికగా 'పవర్' లొల్లి సోమవారమూ కొనసాగింది. సభకురాని వ్యక్తికి ప్రతిపక్షనేత పదవి ఎందుకు అని కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మొదలు పెట్టగా జగదీశ్‌రెడ్డి కౌంటర్..సీఎం జోక్యం..జగదీశ్‌రెడ్డిపై మంత్రి కోమటిరెడ్డి ఆరోపణలు, సవాళు ..జగదీశ్‌రెడ్డి ప్రతిస వాళ్లతో సభ హీటెక్కింది. శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి జోక్యం..సభ్యుల తీరుపై స్పీకర్ హెచ్చరికల వరకు దారి తీసింది. అంతిమంగా విద్యుత్‌పై వాడి వేడిగా చర్చ నడిచింది.

### జగదీశ్‌రెడ్డి చర్లపల్లి జైలులో ఉండి మాట్లాడుతున్నట్టుంది : సీఎం రేవంత్‌రెడ్డి

జగదీశ్‌రెడ్డి చర్లపల్లి జైలులో ఉండి మాట్లాడుతున్నట్టు ఉందని సీఎం రేవంత్ రెడ్డి చురకలు అంటించారు. న్యాయ విచారణ చేయిస్తామని తాము అనలేదనీ, మంత్రి కోమటిరెడ్డి మాట్లాడితే.. సత్యహరి చంద్రుడి తర్వాత కేసీఆరే అన్నట్టుగా న్యాయవిచారణను కోరారని గుర్తుచేశారు. వాళ్లు విచారణ అడిగితే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని హైకోర్టును అడగ్గా.. రిటైర్డ్ జడ్జితో జరిపించాలని సూచించిన విషయాన్ని ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో జస్టిస్(రిటైర్డ్) నరసింహారెడ్డి కమిషన్ వేశామని గుర్తుచేశారు. విచారణ కమిషన్ ముందు వాదనలు వినిపించకుండా దాన్ని రద్దు చేయాలని హైకోర్టు మెట్లెక్కారని విమర్శించారు. వారి వాదనలను హైకోర్టు తిరస్కరించగా సుప్రీం కోర్టును బీఆర్ఎస్ ఆశ్రయించిందన్నారు. విచారణ కొనసాగాల్సిందేననీ, కమిషన్ చైర్మెన్ తీరుపై అభ్యంతరాలున్న నేపథ్యంలో కొత్తవారిని నియమించాలని సుప్రీంకోర్టు తేల్చి చెప్పిందన్నారు. సోమవారం సాయంత్రంలోగా కమిషన్‌కు కొత్త చైర్మెన్‌ను నియమిస్తామని చెప్పారు. హైదరాబాద్ నగరానికి పెట్టుబడులను విరివిగా తీసుకురావడానికి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం నాణ్యమైన విద్యుత్ అందించడానికి చర్యలు మొదలుపెట్టిందన్నారు. ప్రాజెక్టులున్న ప్రాంతానికే విద్యుత్ పోతుందన్న నిబంధనలతో మధ్యప్రదేశ్ ప్రభుత్వంలో గతంలో పడిన ఇబ్బందుల నేపథ్యంలో తెలంగాణ ఎంపీలంతా జరుగబోతున్న నష్టాన్ని జైపాల్‌రెడ్డి వద్ద ప్రస్తావించారన్నారు. దీంతో ఆయన అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్, యూపీఏ-2 చైర్‌పర్సన్ సోనియాగాంధీలను ఒప్పించి తెలంగాణకు 53.46 శాతం విద్యుత్ దక్కేలా కృషి చేశారని చెప్పారు. ఇక్కడ సభలో పొంకనాలు కొడుతున్నవాళ్లెవ్వరూ ఏం చేయలేదన్నారు. 2014-15లో సభను తప్పుదోవపట్టించేలా కేసీఆర్ మాట్లాడితే తాను ప్రశ్నించాననీ, దీంతో మార్షల్స్‌తో బలవంతంగా బయటకు పంపారని గుర్తుచేశారు. రాష్ట్రంలో 5600 మెగావాట్ల సోలార్ పవర్‌ను సృష్టించామని జగదీశ్‌రెడ్డి చెబుతున్నదంతా అబద్ధమన్నారు. ప్రభుత్వం తయారు చేసిన సోలార్ పవర్ ఒక మెగావాట్ మాత్రమేనని కుండలు బద్దలుకొట్టి చెప్పారు. పవర్‌ప్లాంట్ల నిర్మాణాన్ని గంపగుత్తగా బెల్ సంస్థకు ఇచ్చారన్నారు. ఆ సంస్థకు ఇచ్చి సివిల్ కాంట్రాక్టులన్నింటినీ అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం తన అనుయాయులకు కట్టబెట్టిందనీ,

మిగతా 6లో..

# నగరంలో శాంతిభద్రతలు లేవు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ముస్లింల పట్ల కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు దారుణంగా ఉందని హైదరాబాద్ ఎంపి, మజ్లిస్ అసదుద్దీన్ ఒవైసీ అసంతృప్తి వ్యక్తం చేశారు. చివరికి దేశంలోని ముస్లింలను అంటరాని వారిగా చూస్తున్నారని స్పందించారు. కేంద్ర బడ్జెట్‌లో ఈసారి కూడా ముస్లింల పట్ల ఎటువంటి దృష్టి సారించలేదని, నిర్మలా సీతారామన్ పద్దులు ముస్లిం వర్గాలను దాటవేస్తూ ఖరారు అయ్యాయని విమర్శించారు. కేంద్ర బడ్జెట్‌పై లోక్‌సభలో జరిగిన చర్చలో సోమవారం అసద్ మాట్లాడారు. దేశంలోని ముస్లింల పరిస్థితి పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తీరు పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. 'ఈ నా ప్రియమైన దేశంలో ముస్లింలు నిరుపేదలుగా ఉన్నారు. ముస్లిం మహిళలు అత్యధిక స్థాయిలో నిరాశ నిస్పృహలకు లోనయ్యారు' అని ఆయన ఘాటుగా మాట్లాడారు. ఈ ప్రభుత్వం పాటిస్తున్న సమ్మిశ్రితం, సమానత్వం ఏ దిశలో వెళ్లుతున్నది? ప్రభుత్వ దృక్పథ కోణంలో చూస్తే ముస్లింలు అంతా అంటరాని వాళ్లు అనే విషయం స్పష్టం అవుతోందని హైదరాబాద్ ఎంపి కేంద్రంలోని మోడీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఈ దేశంలో 17 కోట్ల మంది ముస్లింలు ఉన్నారు. మరి బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి కేవలం నాలుగు వర్గాలను ప్రస్తావించారు. వారికి కేటాయింపుల కోసం తాపత్రయపడ్డారు. అయితే దేశంలోని ముస్లింల్లో పేదలు, యువత, రైతులు, మహిళలు లేరనే తీరుతో బడ్జెట్ ప్రసంగం , బడ్జెట్ కేటాయింపులు జరిగాయని విమర్శించారు. ఈ సందర్భంగా తన వాదనను బలోపేతం చేసుకునేందుకు ఈ ఎంపి గణాంకాలను పొందుపర్చారు. ముస్లింలలో 15 నుంచి 24 సంవత్సరాల లోపు వారిలో కేవలం 29 శాతం మందికే విద్యా సౌకర్యం ఉంది. బిసిలు, ఎస్‌సి ఎస్‌టిలు, అగ్రవర్ణాలతో పోలిస్తే ఈ నిష్పత్తి పేలవంగా ఉందన్నారు. కాగా ఉన్నత విద్య స్థాయికి చేరుకునే ముస్లింల సంఖ్య కేవలం 5 శాతమే ఉంది. ఈ దశలో ఆయన పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (పిఎఫ్ఎల్ఎస్) ను ప్రస్తావించారు. జీవన క్రమంలో ముస్లింలు అనేక విధాలుగా ఆర్థిక చిక్కులు ఎదుర్కొంటున్నారు. సరైన జీవనోపాధి ఉండదు. ఎక్కువగా చిల్లర వ్యాపారాలు రోజువారి పనులతో కొంత మేరకు ఉపాధి పొందే వారి సంఖ్య 58.4 శాతం వరకూ ఉంది. అయితే ముస్లింలలో ఉద్యోగాలు పొందిన వేతన జీవుల జాబితాలో చేరిన వారు 15 శాతమే ఉన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
30-07-2024


## ఉప సర్పంచ్ కాశీరాం కుటుంబాన్ని పరామర్శించిన ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజు



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:
బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామములో మాజీ ఉప సర్పంచ్ కశీరం అకస్మాతుగా చనిపోవడం జరిగింది. సోమవారం వారి కుటుంబాని పర్మార్శించి ఆర్థిక సహాయం చేసిన అగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల్ రాజ్ . ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఖలేక్, పర్వారెడ్డి , సతీష్ గౌడ్ , తదితరులు, ఉన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ఎస్.ఆర్ ఫౌండేషన్



టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్
తాను చనిపోతూ అవయవ దానం చేసి మరో నలుగురికి ప్రాణం పోసిన మెట్టు ప్రవీణ్ (పెద్దమల్లారెడ్డి) కుటుంబానికి ఎస్.ఆర్.ఫౌండేషన్ సభ్యులు అండగా నిలిచారు.ఇంటిపై కప్పుల కోసం 20వేల రూపాయలను అందించిన తిమ్మయ్య సుభాష్ రెడ్డి ప్రవీణ్ భార్య రేఖ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దమల్లారెడ్డి సొసైటీ చైర్మన్ రాజా గౌడ్.సతీష్ రెడ్డి, ఎంపీటీసీ, సభ్యుడు సాయ గౌడ్,లింగంపేట స్వామి గౌడ్,వెంకట్ స్వామి గౌడ్,సుదర్శన్ గౌడ్,రవీందర్ గౌడ్,ఈశ్వర్ రెడ్డి,సొసైటీ డైరెక్టర్ సల్లిమెడ బాబు,సురుష్,బిబిపేట వైస్ ఎంపీపీ రవీందర్ రెడ్డి,జనగామ మాజీ సర్పంచ్ మట్ట శ్రీనివాస్,జీవన్ రెడ్డి,వెంకట్ రెడ్డి,బాబు, మ్యాజిషియన్ సంతోష్,పూస నర్సింగ్,మెట్టు సందీప్ కుమార్,కామినేని సంతోష్ రెడ్డిఉన్నారు.

## మంగల్పాహాడ్ లో యువతి అదృశ్యం..



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి
ఎడపల్లి మండలంలోని మంగల్పాహాడ్ గ్రామానికి చెందిన బూరెడి పూజ అనే యువతి కనబడడం లేదంటూ కుటుంబీకులు ఆదివారం ఎడపల్లి పోలీసులకు పిర్యాదు చేశారు.. ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణ రెడ్డి తెలిపిన వివరాల మేరకు మంగల్పాహాడ్ గ్రామానికి చెందిన 21 సంవత్సరాల బూరెడి పూజ గత నెల 24నుండి కనబడడం లేదని తల్లి బూరెడి రాధ పిర్యాదు చేశారన్నారు.ఈనెల 24న మగ్గం వర్క్ కు సంబంధించిన వస్తువులు తీసుకుని వస్తానని చెప్పి వెళ్లిన పూజ ఇప్పటివరకు ఇంటికి తిరిగి రాలేదని బంధువుల ఇండ్లలో విచారణ చేపట్టినా ఫలితం లేదని యువతి తల్లి బూరెడి రాధ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ప్రమాద బాధితులను పరామర్శించిన సింగరేణి సిఎండి బలరాం



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-
సింగరేణి రామగుండం 1 ఏరియాలోని జిడికే 2 ఇంక్లైన్ గనిలో శనివారం జరిగిన రూఫ్ ఫాల్ ప్రమాదంలో గాయపడి,హైదరాబాద్ గచ్చిబౌలి ఒమేగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సింగరేణి ఉద్యోగులు సంపత్,శంకర్,నోయల్ రాజులను ఆసుపత్రిలో ఆదివారం సింగరేణి సిఎండి ఎన్ బలరాం పరామర్శించారు.ముందుగా ప్రమాదంలో తీవ్ర గాయాల పాలైన సంపత్ ను పరామర్శించి,త్వరలోనే కోల్కుంటావని మనోధైర్యం కలిగించారు.అదే విధంగా శంకర్ నోయల్ రాజు లను సైతం పరామర్శించారు.ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులతో సిఎండి మాట్లాడుతూ,ఖర్చుకు వెనకాడకుండా,ఉద్యోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఆసుపత్రి వైద్యులు మాట్లాడుతూ, ఉద్యోగులకు ప్రాణాపాయం లేదని తెలిపారు.అనంతరం ఉద్యోగుల కుటుంబ సభ్యులు కలిసి, వారిని ఓదార్చారు. ఈసందర్భంగా సిఎండి బలరాం మాట్లాడుతూ,అన్ని విధాలుగా అండగా ఉంటామని, త్వరలోనే వారు పూర్తిగా కోరుకుంటారని భరోసా ఇచ్చారు. ఉద్యోగులకు అందించే వైద్య సేవలను ఎప్పటికప్పుడు తెలియజేయాలని డివైసిఎంఓ డాక్టర్ బాల కోటయ్య కు సూచించారు.

## స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-
పట్టణంలోని మూడవ జోన్ కు చెందిన దాసరి శంకర్ ఇటీవల గుండెపోటుతో మరణించగా, శంకర్ చిన్న నాటి స్నేహితులైన 1995-96 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు అండగా నిలిచారు. సోమవారం వారు శంకర్ కుటుంబ సభ్యులను పరామర్శించి, 26 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో శంకర్ భార్య జ్యోతి, వారి ఇరువురు పిల్లలు, స్నేహితులు టీ రవికుమార్, వి శ్రీనివాస్, జె కుమార్, కె చంద్రమోహన్, ఆర్ కుమార్, కె చారి, కడారి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు గనులను సింగరేణి కేటాయించాలి

### రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయాలి
### సింగరేణి ప్రైవేటీకరణ చేస్తే ఊరుకోం
### సిపిఎం ఆధ్వర్యంలో సింగరేణి పరిరక్షణ బస్సు యాత్ర ప్రారంభం
### జెండా ఊపి ప్రారంభించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం





టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-
సింగరేణి పరిధిలోని బొగ్గు క్షేత్రాలను సింగరేణికే కేటాయించాలని, ఈ మేరకు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయాలని, సింగరేణి ప్రైవేట్ పరం చేయాలని చూస్తే చూస్తూ ఊరుకోమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో సింగరేణి పరిరక్షణ పేరుతో చేపట్టిన బస్సు యాత్రను సోమవారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి బస్సు జాతకం ప్రారంభించారు. ముందుగా బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తాలో కల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, నివాళులు అర్పించి, అనంతరం యాత్రను ప్రారంభించారు. ఈ యాత్ర సోమవారం జిల్లాలోని బెల్లంపల్లి, సోమగూడెం, మందమర్రి, రామకృష్ణా పూర్ లో కొనసాగింది. ఈ సందర్భంగా బెల్లంపల్లి లో నిర్వహించిన కార్యక్రమంలో తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ, సింగరేణి ప్రభుత్వం పరంలో ఉంది కాబట్టే కార్మికులకు హక్కులు ఉన్నాయని, ఇప్పుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సింగరేణి ప్రైవేటికరణ కోసం వేలం వేస్తున్నారని, సింగరేణి ప్రైవేటికరణ అయితే కార్మికులకు హక్కులు, భద్రత ఉ ఒడమన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం సైతం సింగరేణి ప్రైవేటికరణ చేయమని చెపుతూనే, ఇటీవల హైదరాబాద్ లో జరిగిన వేలం పాటలో రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క పాల్గొనడం దేనికి సంకేతమని, దీనికి రాష్ట్ర ప్రభుత్వం సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు. మన రాష్ట్రంలోని బొగ్గు గనులను ప్రైవేటీకరణ చేస్తూ, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఒరిస్సాలోని నైని గని కోల్ ప్రాజెక్టు నుండి బొగ్గు కొనుగోలు చేయాలని చెబుతున్నారని, దీనిని ఏమంటారో కార్మికులరా ఆలోచించాలని సూచించారు. సింగరేణిలో ఎక్కువ శాతం వాటగా ఉన్న రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు వెనకడుగు వేస్తుందని ప్రశ్నించారు. వెంటనే అసెంబ్లీలో సింగరేణిని ప్రైవేటికరణ చెయ్యమని తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అన్ని రాజకీయ పార్టీలను ఢిల్లీకి తీసుకొని పోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. అదే విదంగా రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు, ప్రజలందరు సింగరేణి పరిరక్షణ కై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు, ఎస్ వీరయ్య లు మాట్లాడుతూ, సింగరేణి ఉంది కాబట్టే ఈ ప్రాంత బిడ్డలందరికీ ఉద్యోగాలు ఉన్నాయని , అదే సింగరేణి లేకపోతే ఇక్కడి బిడ్డలు ఉపాధి కోసం దుబాయ్, ముంబయి వెళ్ళల్సిన పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రధాన మంత్రి అయినా తరవాత అదాని, అంబానీలు ప్రపంచంలో గొప్ప ధనవంతులు అయ్యారని, అంటే కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఎవరికోసం పని చేస్తుందో ఆలోచించాలని సూచించారు. నేషనల్ మనిటైజేషన్ పేరుతో ప్రభుత్వ రంగా సంస్థలను లీజుకు 99 సంవత్సరాలు ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం సన్నద్ధం చేస్తుందన్నారు. సింగరేణిలో కార్మికుల సంఖ్య తగ్గుతు, యంత్రాల సంఖ్య పెరుగుతుందని, సింగరేణిని ప్రైవేట్ పరం చేసే కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదామని తెలిపారు. సింగరేణి లేకపోతే గుడిసె వాసుల ఇంట్లో కరెంటు ఉండదని, ఈ విద్యుత్ ను రాబోయే రోజుల్లో ప్రభుత్వం అమ్మితే కొనుకోనే పరిస్థితిలో గుడిసె వాసులు ఉన్నారా అని ప్రశ్నించారు. బొగ్గు గనులను ప్రైవేట్ లో రావడానికి, విదేశీ కంపెనీ అప్పచెప్ప డానికి బీజేపీ చట్టం చేసిందని, ఈ చట్టంతో బొగ్గు గనులను పొందాలంటే వేలం పాటలో పాల్గొనాలని బీజేపీ చట్టం చేసిందని తెలిపారు. తెలంగాణలో ఉన్న బొగ్గు గనులన్నీ ప్రభుత్వం పరంలో ఉండాలని, సింగరేణికే ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడే రెండు సింగరేణి బ్లాకులను ప్రైవేట్ పరం చేసిందని, అందుకే ప్రజలు బిఆర్ఎస్ ను ఓడించారన్నారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయని, ఇప్పటికైనా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అలోచించి, వెంటనే సింగరేణిని ప్రైవేటికరణ చెయ్యమని తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ల ఆశయ్య మాట్లాడుతూ, తెలంగాణకు హక్కుగా ఉన్న సింగరేణిని ప్రైవేటికరణ చేస్తే ఊరుకోమని స్పష్టం చేశారు. ఓపెన్ కాస్ట్ లతో మంచిర్యాల జిల్లా మొత్తం బొందల గడ్డగా మారుతుందని, పశువులకు సరియైన గడ్డి సైతం దొరకడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన రైతు వ్యతిరేక చట్టలకు ఏవిదంగా పోరాటం చేసి సాధించుకున్నామో, అదే స్ఫూర్తితో పోరాటం చేయాలని ప్రజానీకాని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ, సిఐటియు, దాని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్, సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో ట్రేడ్,ఎక్స్పో,ఎగ్జిబిషన్ లో మొదటి బహుమతి సాధించిన నారాయణపురం మాధగోని వెంకటేష్



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం
సంస్థాన్ నారాయణపురం ఫోటో,వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం,ఫోటో టెక్,కలిసి ఏర్పాటుచేసిన ఫోటో ట్రేడ్ ఎక్స్ పో, 2024,ఫ్యాషన్ షో,లో పుష్ప డిజైనింగ్ కాంపిటీషన్లో సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన మాధగోని వెంకటేష్ మొదటి బహుమతి పొందారు.ఈ బహుమతిని మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకన్ల జగదీశ్ రెడ్డి,అధ్యక్షులు వెంకటరెడ్డి, ఎస్కే హుస్సేన్,రాపర్తి శ్రీనివాస్ గౌడ్ శైలేందర్,కిషన్ గుప్తా,వి3 ఛానల్ కాచం సత్యనారాయణ,రాఘవరెడ్డి, భువనగిరి జిల్లా అధ్యక్షులు మాధవ రెడ్డి,చేతుల మీదుగా అవార్డు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్లు,తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం
సంస్థాన్ నారాయణపురం మండలకేంద్రానికి చెందిన కీర్తిశేషులు నూతి సత్తమ్మ గారు .ఈ మధ్యన చనిపోయిందని తెలుసుకున్న వారి కుమారుడు.10వ తరగతి ( 2008-09 ) స్నేహితులందరూ.శివనేనిగూడెం వెళ్లి ఆ కుటుంబ సభ్యులను ఓదార్చి 12 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశాము.ఈ కార్యక్రమంలో వారి బాల్యమిత్రులు ఓరుగంటి లింగస్వామి, గవ్వల నాగరాజ్ ,బద్దుల మల్లేష్ ,నీళ్ల శివకుమార్ మిత్రులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చాగంటి ప్రవచనం...



### బాగా చదువుకొని మంచి పేరు తెచ్చుకోవాలి...
### ఎల్లపుడు చిరునవ్వుతో సంతోషంగా ఉండాలి...




టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్
బోధన్ పట్టణంలోని శ్రీ విజయసాయి పాఠశాలలో సోమవారం ప్రవచన చక్రవర్తి, ప్రవచన సార్వాభౌమ, బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు విలువలతో కూడిన విద్య అనే అంశంపై ప్రవచన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు కష్టాలను ఎదుర్కుని పోరాడాలని సూచించారు. ఎల్లప్పుడూ చిరునవ్వుతో సంతోషంగా ఉండాలన్నారు. భగవంతుడు మనుషులకు ఇచ్చిన వరం చిరునవ్వు అని పేర్కొన్నారు. ఉన్నతంగా చదువుకుని గురువులకు, తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ముందుగా పాఠశాల విద్యార్థినిల నృత్య ప్రదర్శన అందరిని విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం పాఠశాల యాజమాన్యంతో కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి, ఏసీపీ శ్రీనివాస్ లు చాగంటి కోటేశ్వరరావు ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ మోహన్, మేనేజర్ చక్రవర్తి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నయ్యలా ఆడపిల్లలకు అండగా ఉంటాం

### ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-
తల్లిదండ్రులను కోల్పోయి, అనాధలుగా మారిన అభిలాష, అర్చన అను ఆడపిల్లలకు అన్నయ లాగా అండగా ఉంటామని ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ అజీమొద్దీన్ తెలిపారు. సోమవారం సొసైటీ ఆధ్వర్యంలో వారిని పరామర్శించి, కొంత ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా అజీమొద్దీన్ మాట్లాడుతూ, ధోనాచారి అభిలాష, అర్చన ల తల్లిదండ్రులు అనారోగ్యంతో మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి సొసైటీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, అర్చన పెళ్లికి సైతం ఆర్థిక సాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. వీరి కుటుంబానికి దాతల సహకారం అవసరం ఉందని, దాతలు స్పందించి సొసైటీని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభుదేవ్, కార్యదర్శి గాండ్ల సంజీవ్, పట్టణ అధ్యక్షుడు నందిపట రాజ్ కుమార్, సభ్యులు ఎండి జావిద్ పాషా,



నాగరాజు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# గనుల వేలానికి వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

సింగరేణి పరిధిలోని బొగ్గు గనుల వేలానికి వ్యతిరేకిస్తూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో తీర్మానం చేసి, కేంద్రానికి పంపాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి నాగరాజు గోపాల్ డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సింగరేణి పరిరక్షణ బస్సు యాత్రను విజయవంతం చేయాలని కోరుతూ, సోమవారం వారు ఏరియాలోని కేకే 5 గని, కాసీపేట 2 గనులపై వేరువేరుగా నిర్వహించిన ద్వార సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సిపిఎం ఆధ్వర్యంలో జరుగుతున్న బస్సు యాత్రకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని, కార్మికులందరూ పెద్ద ఎత్తున మద్దతు తెలిపాలని కోరారు. గత ఆర్థిక సంవత్సరం ముగిసి, మూడు నెలలు దాటినా ఇప్పటివరకు సంస్థ లాభాలను వెల్లడించడం లేదని, వెంటనే లాభాలను వెల్లడించి 35 శాతం వాటా కార్మికులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గెలిచిన సంఘం కు గుర్తింపు పత్రం రెండు సంవత్సరాలకు తీసుకుని, కార్మిక సమస్యలపై నిర్వహించాల్సిన స్ట్రక్చరల్ సమావేశాలు నిర్వహించి, కార్మిక సమస్యలు పరిష్కరించాలన్నారు. అనంతరం సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భూపాల్, ఫైళ్ల ఆశయ్య లు మాట్లాడుతూ, సింగరేణి పరిరక్షణ పేరుతో సిపిఐ (ఎం) ఆధ్వర్యంలో బెల్లంపల్లిలో మొదలైన బస్సు యాత్ర అన్ని ఏరియాలో తిరుగుతూ, కార్మికులను కలుస్తూ, వేలం పాటల గురించి కార్మికులకు అవగాహన కలిగిస్తూ, కొత్తగూడెంలో ముగుస్తున్నదని, కార్మికులందరూ పెద్ద ఎత్తున మద్దతు తెలిపాలని కోరారు. మార్పు కోసం బిఆర్ఎస్ ను కాదని ఎన్నుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం అయినా ఈ అసెంబ్లీ సమావేశాలలో బొగ్గు గనుల వేలాన్ని రద్దుచేసి తెలంగాణలోని గనులన్నీ సింగరేణికే



కేటాయించి, భవిష్యత్తును కాపాడాలని ఏకవాక్య తీర్మానం చేసి, కేంద్రానికి పంపాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సింగరేణికి వచ్చిన లాభాలలో నుండి కోట్ల రూపాయలను డివిడెంట్ గా తీసుకుంటున్నారే తప్ప సింగరేణి భవిష్యత్తును పెంచే చర్యలు చేయడం లేదని ఆరోపించారు. పైగా కాంగ్రెస్, బిజెపిలు రెండు ఒకరిపై ఒకరు ప్రైవేటీకరణ గురించి విమర్శించు కుంటున్నారని, కాంగ్రెస్ సైతం దానికి తగ్గట్లుగా పార్లమెంటులో బిజెపి ప్రభుత్వంపై పోరాడాలని సూచించారు. అవసరమైతే ఎం ఎం డి ఆర్ యాక్టును ప్రభుత్వ రంగాలైన కోలిండియా, సింగరేణి లకు వేలంపాటలు లేకుండా గనులు కేటాయించే మార్చాలని డిమాండ్ చేశారు. అనంతరం కాసీపేట 2 గనిలో స్వచ్ఛందంగా యూనియన్ లో చేరిన ముగ్గురు యువ కార్మికులు పెరుగు సాయి మిల్కురి సతీష్, గొర్ల సునీల్ కుమార్ లను సిపిఎం రాష్ట్ర నాయకులు భూపాల్ యూనియన్ కండువాలు కప్పి, యూనియన్ లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, సిఐటియు నాయకులు, కార్యకర్తలు, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్, సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థి కి ఆర్థిక సహాయం



టైమ్స్ ఆఫ్ వార్త మోతె

కోదాడ మోతె నిరుపేద విద్యార్థికి ఆర్థిక సహాయం అందించిన కత్రం ట్రస్ట్ యన్ ఆర్ ఐ శ్రీకాంత్ రెడ్డి సోమవారం మండల పరిధిలోని కూడలి తండ గ్రామ పంచాయితీ లో బానోతు వెంకన్న , విజయ దంపతుల కుమారుడు బానోతు సంజీవ నాయక్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ న్యూ ఢిల్లీలో ఈ సి ఈ లో మూడవ సంవత్సరం విద్యను అభ్యసిస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థి కి అనంత గిరి మండలం కిష్టాపురం గ్రామానికి చెందిన కత్రం చారి టబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో 2023 - 2024 సంవత్సరం కు సంబంధించి 50 వేల రూపాయలు అందజేసినారు , 2024 - 2025 విద్యా సంవత్సరం కు గాను 1 లక్ష 40 వేల రూపాయల చెక్కు ను కత్రం శ్రీకాంత్ రెడ్డి , అభిజ్ఞ శ్రీకాంత్ రెడ్డి లు అమెరికా నుండి పంపించారు ఇట్టి చెక్కును కత్రం ట్రస్ట్ సభ్యులు కిరణ్ రెడ్డి , సత్యనారాయణ రెడ్డి చేతుల మీదుగా అందజేసినారు ఈ కార్యక్రమంలో కిష్టాపురం గ్రామ పెద్దలు , కూడలి గ్రామ మాజీ సర్పంచ్ పొనుగోటి నర్సింహ రావు , ఉపాధ్యాయుడు సంగెం వీరయ్య , విద్యార్థి తల్లి తండ్రులు బానోతు వెంకన్న , విజయ , గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి చిత్తారమ్మ అమ్మవారిని దర్శించుకున్న రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య...



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ఆషాడ మాసం బోనాల పండుగ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఆల్ ఇండియా ఓబిసి స్టూడెంట్ అసోసియేషన్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు షామీర్పేట్ రాజేష్ ఆహ్వానం మేరకు కూకట్ పల్లి లోని చిత్తారమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం, జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు గవ్వల భరత్, ఓబిసి జాతీయ స్టూడెంట్ అసోసియేషన్ అధ్యక్షులు కిరణ్ కుమార్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, బీసీ సంక్షేమ సంఘం, బిసి జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ, ప్రీతం, పృద్వి, రాజ్ కుమార్ పటేల్, రాకేష్ దత్త కిరణ్ యాదవ్, మనోజ్ యాదవ్, వంశి యాదవ్, మహేష్ పటేల్, అడ్వకేట్ మైసయ్య, రాజేష్ పటేల్ తదితరులు పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది,...

## మునుగోడు నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా పోటీ చేస్తున్న

### బచ్చనగోని కిరణ్ కుమార్ యాదవ్

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం



మునుగోడు సంస్థాన్ నారాయణపురం త్వరలో జరగబోయే మునుగోడు నియోజకవర్గం యువజన అధ్యక్షుని సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన బచ్చనగోని కిరణ్ కుమార్ యాదవ్, పోటీలో ఉన్నారు. కిరణ్ యాదవ్ గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీలో క్రియాశీలక మైనటువంటి బాధ్యత నిర్వహిస్తున్నాడు. మునుగోడు నియోజకవర్గం స్థాయిలో తనదైన ముద్ర వేసి యువతకు అన్ని రకాల తోడ్పాటు నందిస్తున్న నాయకులు కిరణ్ కుమార్ యాదవ్. గతంలో యూత్ కాంగ్రెస్ లో పనిచేసిన అనుభవం ఆయనకు ఉంది. కాబట్టి మునుగోడు నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా గెలిపించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ఆషాడం మాసం బోనాల ఉత్సవాల లో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణా రావు, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్

### అమ్మవారి ఆశీస్సులు తో ప్రజలందరూ సుబిక్షంగా సంతోషం గా ఉండాలి ... ఎమ్మెల్యే కృష్ణా రావు



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రత్యేకంగా నిలిచే బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఆషాడం మాసం బోనాలు పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని కూకట్పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాజీ కార్పొరేటర్ శ్రావణ్ కుమార్ తో కలిసి మూసాపేట్ చిత్తారమ్మ టెంపుల్ , మోతి నగర్ లోని వివిధ దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబటి శ్రీనివాసు, నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు...

# అనాథలైన ఆడపిల్లలకు అండగా ఆటో కార్మిక సేవాసమితి

### సిపిఎం రాష్ట్ర నాయకుడు భూపాల్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి



పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని ఊరు మందమర్రి గ్రామానికి చెందిన బోనేని ధనాచారి, లక్ష్మీ దంపతులు అకాల మరణంతో అనాథలైన ఆడపిల్లలు అర్చన, అభిలాషలకు ఆటో కార్మిక సేవా సమితి అండగా నిలిచింది సోమవారం వారికి 50 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ ఆటో యూనియన్ అధ్యక్షుడు, ఆటో కార్మిక సేవా సమితి అధ్యక్షుడు మొయ్య రాంబాబు మాట్లాడుతూ, ఆటో కార్మిక సేవా సమితి పేరుతో ట్రస్టును ప్రారంభించి, నిరుపేద కుటుంబాలకు, నిస్సహాయులకు అండగా ఉంటామని, వారికి తోచిన విధంగా సహాయం అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి సభ్యులు నేరెళ్ల వెంకటేష్, చొప్పరి లక్ష్మణ్, బుద్ధ శ్రీనివాస్, ఆకుల శ్రీనివాస్, రామ్ శేఖర్, శివమణి రమేష్, పంబాల శ్రీనివాస్, బత్తిని రాజేశ్వర్ బండారి మల్లేష్, బుక్కాల సంతోష్, కొత్తపల్లి రాజు, సముద్రాల శ్రీనివాస్, సంజీవ్, బండారి శంకర్, మిట్టపల్లి శ్రీనివాస్, కొంగ మల్లేష్, ప్రసాద్, కోట శ్రీనివాస్, దుర్గం రాయమల్లు, చిలుముల రాజు తదితరులు పాల్గొన్నారు.

## పోచారం కొడుకుల బిల్లుల కొరకు పార్టీ మారాడు

### ఏనుగు రవీందర్ రెడ్డి వర్గం కాంగ్రెస్ నాయకుల ఆరోపణ

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ లోని ఏనుగు రవీందర్ రెడ్డి కార్యాలయంలో బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోమవారం పత్రిక సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు ఎలమంచిలి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ పోచారం శ్రీనివాస్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం రైతుల సంక్షేమం కోసం పార్టీ మారుతున్న అని చెప్పిన విషయం పచ్చి అబద్ధమని, కేవలం అతని కొడుకుల బిల్లులు మంజూరు చేయించుకోవడం కోసమే పార్టీ మారారనిఆరోపించారు. నియోజకవర్గంలో కాంట్రాక్టు పనులు చేసిన మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కాంట్రాక్టర్లు బిల్లులు రాక ఇబ్బంది పడుతుంటే పోచారం శ్రీనివాస్ రెడ్డి పార్టీ మారి కేవలం అతని పుత్రుడి బిల్లులు 5 కోట్ల 35 లక్షలు మంజూరు చేసుకున్నారని, దీని కోసమే వారు కాంగ్రెస్ పార్టీలో చేరారని తెలిపారు. అందుకు సంబంధించి మా వద్ద ఆధారాలు ఉన్నాయని, కుండబద్దలు కొట్టారు. ఇకనైనా పోచారం శ్రీనివాస్ రెడ్డి అబద్ధాలు, అసత్యాలు చెప్పడం మాని వాస్తవాలు మాట్లాడాలని కాంగ్రెస్ పార్టీని గ్రూపులుగా విడగొట్టే పనులు మానుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాసాని శ్రీనివాస్ రెడ్డి,గంగాధర్ దిశై



,శివరాజ్ దేశాయ్, హనుమాన్లు ,కమలాకర్ రెడ్డి, మంత్రి గణేష్ , ప్రతాప్ సింగ్ రాథోడ్,శ్రీనివాస్ యాదవ్ , అరిగేయ్ సాయిలు ,దశరథ్ నాయక్,వెంకట్ రెడ్డి ,వాహిద్ హుస్సేన్ ,అమృత్ , రెడ్డి రాంబాబు ,చందర్ నాయక్ ,బాడీ శీను , దత్తు , దేవేందర్ రెడ్డి, తదితరులు, పాల్గొన్నారు.

## విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యత ఇస్తున్న రాచకొండ వలిగొండ పోలీస్.



టైమ్స్ ఆఫ్ వార్త వలిగొండ జూలై 29.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని మహిళా పోలీస్ లతో పెట్రోలింగ్ నిర్వహిస్తూ మరియు విసిబుల్ పోలీసింగ్ లో భాగంగా ఈరోజు వలిగొండ మండల పరిధిలో విజిబుల్ పోలీసింగ్ నిర్వహించి దయల్ 100 యొక్క ప్రాముఖ్యత ను ప్రజలకు అవగాహన కలిగించటం జరిగింది.

## కేకే ఓసిపి ని సందర్శించిన మంచిర్యాల డిసిపి భాస్కర్



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి ఏరియాలోని కేకే ఓసిపి ని మంచిర్యాల డిసిపి భాస్కర్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా డిసిపి భాస్కర్ ను ఏరియా జిఎంఎం మనోహర్ ఘనంగా ఆహ్వానించి, మొక్కను బహుకరించారు. అనంతరం జిఎం ఏ మనోహర్ డిసిపి భాస్కర్ కు ఓసిపి వివరాలను తెలిపి,అనంతరం వారు ఓసిపి వ్యూ పాయింట్ నుండి ఓసిపి సైట్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి,ఓసిపి అధికారులు పాల్గొన్నారు.

## నేటి హాలో కార్మిక చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

మున్సిపాలిటీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నేడు చేపడుతున్న హాలో కార్మిక చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీర్ హరి సింగ్ నాయక్ మున్సిపాలిటీ కార్మికులకు పిలుపునిచ్చారు. నేడు చేపట్టబోయే తెలంగాణ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి సంబంధించి సోమవారం పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పారిశుద్ధ కార్మికులతో సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డిలు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫేస్ రికగ్నైజేషన్ హాజరు, వారాంతపు సెలవులు లేకపోవడంతో మునిసిపాలిటీ సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఔట్సోర్సింగ్ విధానం ఏజెన్సీ ద్వారా జీవిత భత్యాలు చెల్లించడం వలన వారికి శ్రమకు తగ్గ ఫలితం దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు మరణిస్తే 25 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలంటూ డిమాండ్ చేస్తూ రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీ, జిహెచ్ఎంసి సిబ్బంది నేడు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎక్స్ప్రెస్ రైలు నుంచి విడిపోయిన ఇంజిన్, రెండు బోగీలు

బీహార్ సంపర్క్ క్రాంతి ఎక్స్ప్రెస్ నుంచి సోమవారం ఇంజిన్, రెండు బోగీలు వేరుపడడం పెద్ద ప్రమాదం తప్పినట్టయింది. ఖుదీరామ్ బోస్ , కర్పూరి గ్రామ్ రైల్వే స్టేషన్ మధ్య సోమవారం ఉదయం 10 గంటల ప్రాంతంలో జరిగిన ఈ సంఘటనలో ఎవరూ గాయపడలేదు. ఈ సంఘటన జరిగిన సమయంలో రైలు చాలా మెల్లగా వెళుతోంది. గంట తరువాత విడిపోయిన బోగీలను అనుసంధానించడంతో మళ్లీ రైలు కదిలిందని ఈస్ట్సెంట్రల్ రైల్వే సిపిఆర్వొ సరస్వతి చంద్ర తెలియజేశారు. ఈ సంఘటన ఎలా జరిగిందో నిపుణుల బృందం పరిశీలిస్తుందని చెప్పారు.

TIMES OF VARTHA (30-07-24)FF_times of varha main (13-2).qxd 7/30/2024 5:58 AM Page 4



## బోర్లం గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ మండలం బోర్లం గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించడానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఏనుగు రవీందర్ రెడ్డి ( మాజీ ఎమ్మెల్యే) గత కొన్ని రోజులుగా మరణించిన దడిగా హైమద తల్లి మరణించడంతో వారి ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది. గౌస్ మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. కుమ్మరి గుండయ్య కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్లోళ్ల దేవేందర్ రెడ్డి ,ప్రతాప్సింగ్, జనార్దన్ రెడ్డి , మంత్రి గణేష్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, మద్యల్చేరు గంగారాం, సునుగురు పెద్ద బసయ్య, మన్నే బలరాం, సెంట్రింగ్ సాయిలు, షబ్బీర్,బబ్లు, నిసార్, గుండ్ల బాలరాజు, డ్రైవర్ గంగారం, తదితరులు, పాల్గొనడం జరిగింది.

## పోలేపల్లి నర్సయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

టైమ్స్ ఆఫ్ వార్తా వలిగొండ జులై 29.



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని. ఈరోజు శు ఓకిశాలలో పోలేపల్లి నర్సయ్య గారు అనారోగ్యం వల్ల చనిపోయినారు .వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సాను భూతి తెలిపి వారికి మాజీ సర్పంచ్ పైళ్ళ సంధ్యా రాణి ఉ పెందర్ రెడ్డి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేసి నారు. ఈ కార్య క్రమంలో మాజీ ఉప సర్పంచ్ మంగ జగన్,మంగ బా లయ్య,కొండె కిష్టయ్య, పోలేపల్లి ఉప్పలయ్య, దేశపాక అశోక్ మంగ నర్సింహ్మ పోలేపల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో నిజామాబాద్ జిల్లా పై వివక్ష ఎందుకు

### రాష్ట్ర ప్రభుత్వం నుంచి అర్బన్ అభివృద్ధికి ఒక రూపాయి నిధులు కూడా విడుదల కాలేదు

### అర్బన్ సమస్యల పై అసెంబ్లీలో గలమెత్తిన ఎమ్మెల్యే ధన్ పాల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ పరిధిలో నెలకొన్న సమస్యల పై నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా గళమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గెలిచిన ఎమ్మెల్యేలు ప్రజలకు ప్రతినిధులు కానీ ఓడిపోయిన వారు కాదని, ప్రజలు సమస్యలపై తమను అడుగుతారని తను ఎమ్మెల్యే గా గెలిచినప్పటినుంచి తన నియోజకవర్గం అభివృద్ధికి ఒక్క రూపాయి వచ్చిన పాపాన పోలేదని అన్నారు. కనీసం 100 మీటర్ల రోడ్ వేసిన దాఖలాలు లేవని, నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం పైన ఎందుకు వివక్ష అని అన్నారు. కొడంగల్ నియోజకవర్గంలో పది శాతం నిధులు తమ నియోజకవర్గానికి ఇచ్చిన ఇందూర్ నగరం బ్రహ్మాండంగా అభివృద్ధి చెందుతుందని, తన నియోజకవర్గంలో రోడ్స్, డ్రైనేజీ వ్యవస్థలు సరిగా లేక ప్రజలందరు నానా ఇబ్బందులు పడుతూ కాలు బయట పెట్టలేని పరిస్థితి ఉందని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా నిజామాబాద్ నగర ప్రజల గోసను అర్థం చేసుకొని నగర అభివృద్ధికి సరిపడ నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ విషయంలో కెసిఆర్ చెప్పింది ఇందూర్ ప్రజలు ఇప్పటికి మరిచిపోలేదని, కెసిఆర్ అల్లుడు వస్తే ఏడ పడుకోవాలి..?కోళ్లని ఏడ కమ్మలి..?మేకను ఏడ కట్టేయాలి..?ఆడపిల్ల బట్టలు ఏడ మార్చుకోవాలి..? ఆడబిడ్డల ఆత్మగౌరవ సమస్య కాదా అని బ్రహ్మాండంగా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తాం అని,సొంత ఇంటి జాగా ఉంటే 5 లక్షలు ఇస్తామని కళ్ళబొల్లి మాటలు చెప్పి పదేళ్లకు మా నియోజకవర్గంలోని నాగారంలో 396,బైపాస్ లో 252 చాలీచాలని ఇల్లు నిర్మించి వాటిని అర్హులైన వారికీ కేటా యించకుండా అవి శిథిలావస్థలో ఉన్నాయని అన్నారు. గత ప్రభుత్వం ఇష్టానుసారంగా ప్రభుత్వ ఉత్తర్వు కు వ్యతిరేకంగా ఎంపిక చేసిన జాబితాను రద్దు చేసి నిజమైన అర్హుల జాబితా ఎంపిక చేసి వారికీ ఇండ్లు కేటాయించాలని,రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న ఇందిరమ్మ ఇండ్లు కూడా అర్హులైన వారికి మంజూరు చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. నిజామాబాదు జిల్లాలో ఎంతో మంది చదువుకున్న యువత ఉపాధి అవకాశాలు గల్ఫ్ దేశాలకు వెళ్లి కుటుంబాలను పోషించుకునే పరిస్థితి ఉందని, గత ప్రభుత్వం 45 కోట్ల బడ్జెట్ తో నిర్మించిన ఐ టి హబ్ ను నిర్మించిన నిజామాబాద్ జిల్లా యువతకు ఉ ద్యోగ ఉపాధి అవకాశాలు దక్కడం లేదని అన్నారు. ఐటీ హబ్ లో 680 సీటింగ్ సామర్థ్యం ఉన్న సగానికి పైగ ఖాళీలు ఉ న్నాయని, కారణం ప్రముఖ పేరున్న కంపెనీలు లేకపోవడమే అని మంత్రి శ్రీధర్ బాబు జిల్లాలో హబ్ పైన ప్రతేక దృష్టి పెట్టి లీడింగ్ కంపెనీలు తీసుకొచ్చి, అభివృద్ధి చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం షుగర్ ఫ్యాక్టరీలు తెరుస్తాం అన్నారు కానీ అభివృద్ధికి నిధులు కేటాయించిలేదని జిల్లాలో ఉన్న బోధన్ షుగర్ ఫ్యాక్టరీ, పక్క జిల్లాలో ఉన్న ముత్యం పేట షుగర్ ఫ్యాక్టరీ తెరవడమే కాకుండా వాటి అభివృద్ధికి సరిపడా నిధులు కేటాయించాలని డిమాండ్ చేసారు. అదేవిధంగా డిచ్పల్లి లోని ఉన్న తెలంగాణ యూనివర్సిటీలో నిత్యం సమస్యలే అని విద్యార్థులకు పురుగుల అన్నం పెడుతున్న పరిస్థితి ఉందని యూనివర్సిటీ మౌలిక సౌకర్యాల కల్పనతో పాటు ఇంజినీరింగ్ కళాశాల కూడా మంజూరు చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

## బోనాల ఉత్సవాలలో పాల్గొన్న జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

బోనాల పండుగ కూకట్ పల్లి నియోజకవర్గంలో జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ నియోజకవర్గంలోని పలు అమ్మవారి దేవాలయంలో ని పూజలలో పాల్గొన్నారు .బాలానగర్ లో కళ్యాణ్ నగర్ లోని శ్రీశ్రీ కట్ట మైసమ్మ దేవాలయం నకు, బోయినపల్లి లోని శ్రీ మహంకాళి దేవాలయంనకు,మూసాపేట్ లోని శ్రీ కట్ట మైసమ్మ దేవాలయమునకు దేవాలయం కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు అమ్మవారి పూజలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని జనసేన పార్టీ నాయకులు మండలి దయాకర్ ,కొల్లా శంకర్,కిషోర్ నాగరాజు, కాకుమాను లక్ష్మణరావు, పులగం సుబ్బు ,నరేష్ ,విష్ణు తదితరులు పాల్గొన్నారు...

## జుక్కల్ నియోజకవర్గంలో పెద్ద మొత్తంలో ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు పక్కదారి..?

### ప్రభుత్వ ఉపాధ్యాయుల చేతివాటం.! కొన్ని చోట్ల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకూ పాతపుస్తకాలతోనే సర్దుబాటు...

### జుక్కల్ నియోజకవర్గంలో ప్రైవెట్ విద్యాసంస్థలకూ ప్రోత్సహిస్తున్న ఇద్దరు ఎంఈఓ లు....

### జిల్లా ఉన్నత విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ లోపం విద్యార్థులకూ శాపం.....

### ఏ ఐ ఎస్ బిజిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ డిమాండ్....

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



బాన్సువాడ డివిజన్ పరిధిలోని జుక్కల్ నియోజకవర్గం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద విద్యార్థుల కోసం పాఠ్యపుస్తకాలను ఉచితంగా అందచేస్తుంది. కానీ జుక్కల్ నియోజకవర్గంలో మాత్రం పెద్ద మొత్తంలోనే పాఠ్యపుస్తకాలు పక్కదారి పడుతున్నాయని ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతు ఈ సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చినటువంటి పాఠ్యపుస్తకాలు మొదట జిల్లా విద్యాశాఖ కార్యాలయలకు చేరుకొని, ఆ తర్వాత ఆయా మండలలో ఉండే ఎం.ఈ.ఓ కార్యలయకూ అందచేస్తుంది. ఆ తర్వాత ఎం.ఈ.ఓ కార్యాలయల నుంచి ఆయా గ్రామలలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న విద్యార్థుల సంఖ్యబట్టి పాఠ్యపుస్తకాలను ప్రధానోపాధ్యాయులకి పంపిణి చేస్తారు అన్ని ఆయన అన్నారు. అక్కడి ఉపాధ్యాయులు విద్యార్థులకూ పాఠ్యపుస్తకాలు పంపిణి చేయాలి కాని కొందరు ప్రభుత్వ ఉపాధ్యాయులు బయట వ్యక్తులకి,ప్రైవెట్ పాఠశాలల యాజమాన్యలకు విక్రాయించడం జరుగుతుందని ఆయన అన్నారు. కొత్త పాఠ్యపుస్తకాలని బయట వ్యక్తులకు ఇచ్చి వారి పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకి పోయిన సంవత్సర విద్యార్థుల నుంచి తిసుకున్నటువాంటి పాత పుస్తకాలను విద్యార్థులకూ అందచేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో కొన్ని మండలలో కూడ ఇలానే జరుగుతుందని ఆయన అన్నారు. ముఖ్యంగా జిల్లా ఉన్నత విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వలనే ఇలా జరుగుతుందని ఆయన అన్నారు. అందుకని వెంటనే జిల్లా ఉన్నత అధికారులు జిల్లా విద్యాశాఖ అధికారులు జుక్కల్ నియోజకవర్గంలోని ఆయా మండలలో పర్యవేక్షణ చేసి నిరుపేద విద్యార్థులకూ న్యాయం చేయాలని ఆయన అధికారులనూ కోరారు.

# ఉపాధి కోల్పోయిన కార్మికులకు కంపెనీ యజమాన్యం నుంచి నష్ట పరిహారం

### -బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్...

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్ మున్సిపల్ పరిధిలోనీ ఇండస్ట్రీ ఏరియా "మాస్క్ ఎంటర్ ప్రైజెస్"కంపెనీలో నవీన్ కుమార్ రెడ్డి,రవి,అనే కార్మికులు గత కొన్ని సంవత్సరాలుగా పని చేయడం జరుగుతుంది. కంపెనీ యజమాన్యం కార్మికులకు ఇద్దరికీ చెప్పకుండా డ్యూటీలో నుంచి తీసివేయడం జరిగింది. కార్మికులకు రావలసిన వేతనం ఇవ్వకుండా,ఏదో రకంగా నిర్లక్ష్యం చేస్తూ కార్మికులకు వేతనం ఇవ్వకుండా ఇబ్బంది పెడుతూ పంపించేవారు,కార్మికులకు ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి కార్మికుల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని గురించి తెలుసుకొని రవిసింగ్ ఆఫీస్ వద్దకు వెళ్లి కార్మికులకి జరిగిన అన్యాయం చెప్పుకున్నారు, ఆ తర్వాత వెంటనే స్పందించిన,రవిసింగ్ హుటాహుటిన, మాస్క్ ఎంటర్ ప్రైజెస్, కంపెనీ దగ్గరికి వెళ్లి యజమాన్యంతో కార్మికులకు రావలసిన వేతనం గురించి పలుమార్లు చర్చించి, కార్మికుల ఇద్దరికీ రావాల్సిన వేతనం నవీన్ కుమార్ రెడ్డికి 1,14,000 వేలు, రవికి 48000 వేల



రూపాయలు ఇప్పించడం జరిగింది. కార్మికులు నవీన్ కుమార్ రెడ్డి,రవి మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి మా తరపున,మా కుటుంబ సభ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్,సుదర్శన్,జగన్,కిరణ్,పాల్గొన్నారు..

# విద్యార్థి వ్యతిరేక విధానాలపై ఉద్యమించండి




### పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహ రావు

టైమ్స్ఆఫ్ వార్త-తొర్రూరు:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై విద్యార్థులంతా సంఘటితంగా ఉద్యమించాలని పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు విద్యార్థులకు పిలుపునిచ్చారు. సోమవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) డివిజన్ నిర్మాణ జనరల్ బాడీ సమావేశం నందీశ్వర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా బి.నరసింహారావు మాట్లాడుతూ... కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యారంగానికి బడ్జెట్ లో తక్కువ నిధులు కేటాయించి, విద్యారంగా అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద విద్యార్థులు చదివే ప్రభుత్వ విద్యాసంస్థలు అనేక సమస్యలతో సతమతమవుతుంటే విద్యార్థులకు నాణ్యమైన విద్య ఎలా లభిస్తుందని ప్రభుత్వాలను ప్రశ్నించారు.? ఇప్పటికైనా ప్రభుత్వ విద్యా సంస్థల్లోని సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో చొరవ చూపాలని కోరారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్, మెస్, కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం, మైనారిటీ సంక్షేమ హాస్టల్స్, స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్స్, రెసిడెన్షియల్స్ కు సొంత భవనాలు నిర్మించాలని, పెరిగిన ధరల కనుగుణంగా హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు నెలకు రూ.2500 రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం పి.డి.ఎస్.యు. తొర్రూర్ డివిజన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తొర్రూరు డివిజన్ అధ్యక్షులుగా బి.నందీశ్వర్, ప్రధాన కార్యదర్శిగా రామ్ చరణ్, ఉపాధ్యక్షులుగా లోకేష్, సహాయ కార్యదర్శిగా గణేష్, కోశాధికారిగా నరేందర్, సభ్యులుగా వీరన్న, సిద్ధు, రవీందర్, డి.సాయి, ఎల్. సుమన్, బి.రవీందర్, సాగర్ తదితరులు ఎన్నికయ్యారు.

## తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ..

### చిత్తారమ్మ తల్లికి వెండి బోనం పట్టు వస్త్రాలు సమర్పించిన గంగుల అంజలి యాదవ్...

### అమ్మని కొలిస్తే సకల సౌభాగ్యాలు కలుగుతాయి.. అంజలి యాదవ్



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధిలో వాడవాడల బోనాల పండుగ మహోత్సవ సంబరాలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఆదివారం గాజుల రామారంలోని చిత్తరమ్మ తల్లికి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు అంజలి యాదవ్ కుటుంబ సభ్యులతో కలిసి ఊరేగింపుగా వెళ్లి చిత్తారమ్మ అమ్మవారికి వెండి బోనం,పట్టు వస్త్రాలు, వడి బియ్యం, నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా అంజలి యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పండుగని ప్రతి ఒక్కరు అమ్మని కొలిస్తే సకల సౌభాగ్యాలు నేలవుగా భావించి పిల్లలు పెద్దలు పెద్ద ఎత్తున శివసత్తుల, పోతరాజుల అవిన్యాసాలతో డప్పు చప్పులతో అంబారాలు అంటే విధంగా సంబరాలు జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు ఉన్నారు..

TIMES OF VARTHA (30-07-24)FF_times of varha main (13-2).qxd 7/30/2024 5:58 AM Page 5



# సీఐడికి జీఎస్టీ స్కామ్?

**హైదరాబాద్ :** మన వాణిజ్య పన్నుల శాఖలో జరిగిన కుంభకోణాన్ని ప్రభుత్వం సీరియస్‌గా పరిగణించింది. ఈ వ్యవహారంలో మాజీ సీఎస్ సోమేశ్ కుమార్ కీలకంగా వ్యవహరించినట్టు ఇప్పటికే సిసిఎస్ ఆధారా లు సేకరించింది. ఈ కేసు ఇతర రాష్ట్రాల్లోతోనూ సంబం ధం ఉన్న నేపథ్యంలో ఈ కేసును సిఐడికి అప్పగించాల ని ప్రభుత్వం భావిస్తు న్నట్టుగా తెలిసింది. దీంతోపాటు ఈ కేసుతో సంబంధం ఉన్న నిందితులను కూడా అరెస్టు చేయాలని పోలీసులు భావిస్తున్నట్టుగా సమాచారం. స్పె షల్ ఇన్షియేటివ్స్ వాట్సాప్ గ్రూపులో మాజీ సిఎస్ సో మేశ్ కీలకంగా ఉన్నారని తేలడంతో సిసిఎస్ పోలీసులు సోమేష్‌కుమార్‌తో పాటు మరికొందరిపై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే రూ. 1,400 కోట్ల కుంభకోణం జరిగిందని దీనిపై అసెంబ్లీలో చర్చించాలని ప్రభుత్వం సిద్ధమయినట్టుగా తెలిసింది. బడ్జెట్ సమావేశాల సందర్భంగా సిఎం రేవం త్ రెడ్డి అసెంబ్లీలో ఈ అంశంపై మాట్లాడే అవకాశం ఉం దని తెలుస్తోంది. దీంతోపాటు ఈ కుంభకోణం తో సంబంధం ఉన్న అవినీతి అధికారులపై సస్పెన్షన్ వేటుతో పాటు శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించినట్టుగా తెలిసింది. ఈ అవినీతిలో భాగస్వాములైన పలు కంపెనీలు, వ్యక్తుల నుంచి రికవరీ యాక్ట్ ను ప్రయోగించి ప్రభుత్వం నష్టపోయిన రూ.1400 కో ట్లను రికవరీ చేసే అవకాశం ఉన్నట్టుగా తెలిసింది. ఇప్పటికే ఈ శాఖలో తవ్వేకొద్దీ అక్రమాలు బయటపడుతుండగా తాజాగా ఈ పెద్ద కుంభకోణంలో పలువురు ఆ శా ఖకు చెందిన అధికారులతో పాటు మాజీ సిఎస్, పలు కంపెనీలు భాగస్వా ములు కావడం విశేషం.

### అసెంబ్లీ సమావేశాలు పూర్తి కాగానే..

ఇప్పటివరకు ఐదుగురిపై కేసులను నమోదు చేసిన సిసిఎస్ పోలీసులు త్వరలోనే నిందితులను అరెస్టు చేసే అవకాశం ఉ న్నట్టుగా తెలిసింది. 75మంది పన్ను చెల్లింపుదారులకు బెనిఫిట్ చేసేందుకు వారి పేర్లను ఆన్‌లైన్‌లో కనిపించకుండా చేయడాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. గత ప్రభుత్వం హయాంలో జరిగిన ఈ కుంభకో ణం వల్ల ప్రభుత్వానికి రూ. 1,400 కోట్ల మేర నష్టం వా టిల్లినట్టు ప్రభుత్వం ప్రాథమికం గా అంచనాకు వచ్చింది. అసెంబ్లీ సమావేశాలు పూర్తి కాగానే ఈ వ్యవహారంలో కీలకంగా వ్యవహరించిన వారిని సిసిఎస్ పోలీసులు అరెస్టు చేసే అవకాశం ఉందని, మరికొందరిపై కేసులు నమోదు చేసే అవకాశం ఉన్నట్టుగా సమాచారం. వాట్సాప్ గ్రూపులకు సమాచారం చేరేలా.. కమర్షియల్ ట్యాక్స్ , ఐఐటీ హైదరాబాద్‌ల మధ్య జరిగిన లావాదేవీలను కూడా అప్పట్లో సోమేష్‌కుమార్‌తో పాటు పలువురు ఆ చెందిన అధికారులు పక్కదారి పట్టించినట్లు ప్రభుత్వం గుర్తించింది. హైదరాబాద్ ఐఐటీ సాఫ్ట్‌వేర్‌లోని సమాచారాన్ని స్పెషల్ ఇనిషియేటివ్ వాట్సాప్ గ్రూపునకు చేరేలా ఆదేశాలు జారీ అయ్యాయని, ఆ గ్రూప్‌లో మాజీ సిఎస్ సోమేశ్ కుమార్ కూడా ఉన్నట్లు సిసిఎస్ పోలీసులు గుర్తించారు. తెలంగాణ బేవరెజస్ కార్పొరేషన్‌లోని కొన్ని కంపెనీల వల్ల కమర్షియల్ ట్యాక్స్ వేయి కోట్లు నష్టం వాటిల్లడంతో పాటు మరో 11 ప్రైవేటు సంస్థలు కూడా ఇలా రూ.400 కోట్ల వరకు ప న్నులు ఎగవేసినట్లు సిసిఎస్ పోలీసులు గుర్తించారు.

### మరికొంతమందికి నోటీసులు

ఈ కేసులో మరికొంత మందికి సిసిఎస్ పోలీసులు నోటీసులు ఇవ్వనున్నట్టుగా సమాచారం. ప్రస్తుతం ఈ కేసు లో ఏ -5గా సోమేశ్ కుమార్ పేరు చేర్చారు. మాజీ సిఎస్ తో పాటు వాణిజ్య పన్నుల శాఖ అడిషనల్ కమిషనర్ కా శీ విశ్వేశ్వర్ రావు, డిప్యూటీ కమిషనర్ ఎ.శివరామ ప్ర సాద్, అసిస్టెంట్ ప్రొఫెసర్ శోభన్ బాబు, జిఎస్టీ సాఫ్ట్‌వేర్‌ను తయారు చేసిన ప్లింటో టెక్నాలజీపై కూడా కేసు న మోదయ్యింది. ఈ నేపథ్యంలోనే సిసిఎస్ కమర్షియల్ ట్యాక్స్ కమిషనర్ రవి కానూరి ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదయ్యింది.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేసిన బండి రమేష్, జీవిఆర్...



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్పల్లి నియోజక వర్గం కేపీహెచ్ బి కాలనీ నివాసి కొత్తగొల్ల రమేష్ 36.నాగయ్య కిడ్నీ స్టోన్ సర్జరీ ఏంజిల్ విల్స్ హాస్పిటల్స్ మూసాపేట్ లో కూకట్పల్లి నియోజక వర్గం కూకట్పల్లి డివిజన్ నివాసి వేష్ణో సోహాన్ దాస్(74) బంజీ దాస్, పక్షవాతం రావడం వలన కూకట్పల్లి లోని రాందేవ్ హాస్పిటల్ లో చికిత్స చేయించుకున్నారు.. చికిత్స అనంతరం కొత్తగొల్ల రమేష్ సొహాన్ దాస్ కుమారుడు రాము కూకట్పల్లి లోని గొట్టుముక్కల వెంకటేశ్వర రావు జీవీఆర్ కార్యాలయానికి రావడం జరిగింది.. వారికి కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి జీవీఆర్ దరకాస్తు చెయ్యడం జరిగింది. బండి రమేష్ సహకారంతో కొత్తగొల్ల రమేష్ కు 30,000 రూపాయలు సోహన్ దాస్ కు 12,000 రూపాయలు మంజూరు అయ్యాయి. సంబంధిత చెక్కును జీవీఆర్ కార్యాలయం లో బండి రమేష్ కొత్తగొల్ల రమేష్,వేశ్నో రాము కు చెక్కులు అందజేయడం జరిగింది..ఈ కార్యక్రమం లో కూకట్పల్లి హౌసింగ్ బోర్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్, కూకట్పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేకల రమేష్, ఫణి కుమార్, వాసు లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కి,బండి రమేష్ కి గొట్టుముక్కల వెంకటేశ్వర రావుకి కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేడు రైతు రుణ మాఫీ రెండవ విడత నిధుల విడుదలలి

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మ కంగా చేపట్టిన రైతు రుణమాఫీ రెండవ విడత నిధులను మంగళవారం (జూలై 30) ఉదయం 11గంటలకు విడుదల చేయనుందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సము దాయంలోని సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, రైతులు, అధికారుల సమక్షంలో రెండో విడత రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమం జరుగు తుందన్నారు.రెండో విడత రుణమాఫీ కార్యక్రమంలో లబ్దిదారులైన రైతులు, ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ, సహకార శాఖల అధికారులు,బ్యాంకర్లు పాల్గొంటారని తెలిపారు.

## చంద్రుగొండ మండల యూత్ అధ్యక్షుడిగా ప్రశాంత్ నాయుడుని గెలిపించండి




చంద్రుగొండ టైమ్స్ అఫ్ వార్త

చంద్రుగొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ప్రశాంత్ నాయుడుని గెలిపించాలని షేక్ ఇమ్రాన్ రామ్మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ప్రశాంత నాయుడు మాట్లాడుతూ మండల కాంగ్రెస్ బలోపేతానికి గతంలో ఏ విధంగా అయితే కష్టపడి పని చేశాను అదేవిధంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నా బాధ్యతలు నిర్వహిస్తారని తెలిపారు. యువత అందరూ మండల యూత్ అధ్యక్షుడిగా ఎన్నుకోవాలని అభ్యర్థించారు

## ఆర్థిక సహాయం అందజేత

టైమ్స్ఆఫ్ వార్త-నాగారం




నాగారం మండలం వర్ధమానుకోట గ్రామంలో రాపోలు లాలు గారు అనారోగ్యంతో మృతి చెందారు ఆ విషయం చెప్పిన వెంటనే లితుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ లి 5000 రూపాయలు అందించారు, వారి ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ ఆకుల బుచ్చిబాబు గారి చేతుల మీదుగా వారి కుటుంబానికి అందించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది, ప్రతి పేద కుటుంబానికి ఎమ్మెల్యే గారు అండగా ఉంటాడని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడోజు ఆంజనేయులు,ఆకుల సాయిలు,గంట మహంకాళి,పోతులూరి చారీ, తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాక్సింగ్‌లో 2 గోల్డ్ మెడల్ సాధించిన బాన్సువాడకు చెందిన పోచారం రూ షాంక్ రెడ్డి..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

పశ్చిమ బెంగాల్ రాజధాని కొల్ కత్తాలో జరిగిన 2వ ఆసియా చేస్ బాక్సింగ్ చాంపియన్ షిప్ లో ఇండియన్ ఓపెన్ ఇంటర్నేషనల్ చెస్ బాక్సింగ్ 2024 లో సబ్ జూనియర్ ఫిట్ చెస్ బాక్సింగ్ లో రెండు గోల్డ్ మెడల్స్ సాధించిన బాన్సువాడ కు చెందిన పోచారం రుషాంక్ రెడ్డి.రుషాంక్ రెడ్డి మాజీ స్పీకర్, మాజీ మంత్రి , బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి మనవడు,మాజీనిజామాబాద్ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి కుమారుడు. సోమవారం కోల్ కత్తా లోని ఖుదీరామ్ అనుశీలన్ కేంద్రంలో జరిగిన ఫైనల్ మ్యాచ్ లో పోచారం రుషాంక్ రెడ్డి కేరళకు చెందిన క్రీడాకారునిపై విజయం సాధించి బంగారు పతకం సాధించారు.తెలంగాణ నుండి ప్రాతినిధ్యం వహించి సీనియర్ మహిళా విభాగంలో కామారెడ్డి జిల్లా పిట్లం కు చెందిన క్రీడాకారిణి వరల్డ్ చాంపియన్ తకడ్పల్లి ప్రతిభ 5 గోల్డ్ మెడల్స్,సబ్ జూనియర్స్ విభాగం లో బాన్సువాడ కు చెందిన రుషాంక్ రెడ్డి 2 గోల్డ్ మెడల్స్, సీనియర్ పురుషుల విభాగంలో పిట్లం కు చెందిన తకడ్పల్లి విజయ్ రాఘవేంద్ర 2 సిల్వర్ మెడల్స్ సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ సిల్వర్ మెడల్స్ సాధించిన క్రీడాకారులకు పలువురు అభినందిస్తూ, హర్షం వ్యక్తం చేశారు.



## మూసీ సుందరీకరణ ఎలా చేస్తారో చెప్పండి

### బీఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద్



**హైదరాబాద్ :** డిజాస్టర్ మేనేజ్‌మెంట్ పేరిట ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న హైడ్రా విధానంతో గ్రేటర్ హైదరాబాద్ నగర అభివృద్ధి, శివారు మున్సిపాల్టీలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని, ఆ నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని బీఆర్ఎస్‌కు చెందిన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంత డిమాండ్ చేశారు. అసెంబ్లీలో సోమవారం పద్దులపై జరిగిన చర్చలో వివేకానంద మాట్లాడుతూ.. మూసీ సుందరీకరణకు సంబంధించిన డీపీఆర్‌ను అందజేయాలని, ఎప్పటిలోగా పూర్తిచేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం వరదల ముంపునకు పరిష్కారంలో ఎస్ఎన్‌డీపీని చేపట్టిందని, ఎస్ఎన్‌డీపీ ఫేజ్ 2ను కూడా ప్రారంభించాలని కోరారు. ట్రాఫిక్ సమస్య నివారణకు గత ప్రభుత్వం అమలు చేసిన ఎస్ఆర్‌డీపీ పాలసీని యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ తాగునీటి అవసరాల రీత్యా సుంకిశాలను సత్వరమే పూర్తిచేయాలని, అందుకు అదనంగా నిధులు కేటాయించాలని సూచించారు. బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని, ఎక్సైజ్ షాపుల కేటాయింపులో 30శాతం గౌడ కమ్యూనిటీకి రిజర్వ్ చేయాలని డిమాండ్ చేశారు.

## సాగు నీళ్లవ్వకపోతే.. జాతీయ రహదారులను దిగ్బంధిస్తాం : వంటేరు ప్రతాప్‌రెడ్డి

**హైదరాబాద్ :** సిద్దిపేట : రైతుల సాగు కోసం తక్షణమే ప్రభుత్వం మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌ల ద్వారా ఒక్కో టీఎంసీ చొప్పున కూడవెల్లి, హల్దీవాగుల్లోకి నీటిని విడుదల చేయాలి. లేని పక్షంలో వచ్చే నెల 2 లేదా 3న రాజీవ్, జాతీయ రహదారులను వేలాది మంది రైతులతో కలిసి దిగ్బంధిస్తామని బీఆర్ఎస్ గజ్వేల్ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సోమవారం గజ్వేల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎంతో మంది రైతుల త్యాగాల ఫలితంగా మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌లను నిర్మించుకున్నామని, వాటి ఫలాలు ప్రతి రైతుకు అందేలా ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. రెండు ప్రాజెక్టుల నుంచి సాగునీళ్లను వదలడంతో పాటు రామాయంపేట, సంగారెడ్డి, తుర్కపల్లి, జగదేవ్‌పూర్ కాలువలు, చెరువులు, కుంటలను నింపాలని డిమాండ్ చేశారు. గతంలో కేసీఆర్‌కు ఒక్క ఫోన్ చేస్తే నీళ్లను వదలడంతో లక్షలాది ఎకరాల్లో పంటలు పండడంతో రైతులు సంతోషంగా ఉన్నరన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే రైతుల పక్షాన ఉద్యమిస్తామన్నారు.



## ఇల్లందలో సెంట్రల్ అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్స్ బృందం పర్యటన

### స్వాగతం పలికిన ఎంపీడీవో పిఆర్ అండ్ ఆర్డి ఉద్యోగులు

### కార్యచరణపై క్షేత్రస్థాయి ఉద్యోగులతో సమావేశం

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



గ్రామీణ ప్రాంతాల్లో జరిగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ అభివృద్ధి పథకాలను పరిశీలించి, అధ్యయనం చేయుటకుగాను మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సెంట్రల్ అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్స్ బృందం సోమవారం మండలంలోని ఇల్లంద గ్రామాన్ని చేరుకున్నట్లు వర్ధన్నపేట ఎంపీడీవో వెంకటరమణ తెలిపారు. 05 గురు సభ్యులతో కూడిన ఈ బృందం 29 జూలై నుండి 03 ఆగస్టు వరకు గ్రామంలో సందర్శించి, పలు ప్రభుత్వ శాఖల పనితీరు ను పరిశీలించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఐదు రోజుల కార్యాచరణ ప్రణాళికను రూపొందించుటకుగాను సోమవారం మండల గ్రామస్థాయి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. అంతేకాకుండా గ్రామపంచాయతీ నిర్వహించే పలు రికార్డులను కూడా పరిశీలించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో వెంకట రత్నం, ఎంపీఈఓ ధనలక్ష్మి, ఏపీఓ నాగేశ్వరరావు, ఏపిఎం వేణు, సీసీ గోలి కొమురయ్య, టి.ఏ.రాజు, పంచాయతీ కార్యదర్శి రామారావు, సెర్ప్ వివోఏలు శోభ, రమ్య, స్రవంతి, రమ, అంగన్వాడి కార్యకర్తలు మాధవి, భారతి, అన్నపూర్ణ, శోభ, రాధిక, కోమలత, ఫీల్డ్ అసిస్టెంట్ రేణుక, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
30-07-2024


## భువనగిరి నియోజకవర్గ కేంద్రంలో

# కాంగ్రెస్ పార్టీకి కార్యాలయం ఎక్కడ?

- భువనగిరిలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయ నిర్మాణం చేపట్టేదెవరు దేవరు ?
- పట్టణం లోని సర్వేనెంబర్ 913లో రెండు ఎకరాల వక్ఫ్ భూమిలో కార్యాలయ నిర్మాణం జరిగేనా?
- బిఆర్ఎస్ పార్టీకి హనుమకొండు హైదరాబాద్ రహదారిలో విశాలమైన కార్యాలయం..
- సిపిఐ(ఎం) పార్టీకి ప్రభుత్వ భూమిలో విశాలమైన కార్యాలయం, బిజెపి పార్టీ కార్యాలయం
- భువనగిరి నియోజకవర్గానికి 18 సార్లు ఎన్నికలు అయినా జాతీయ పార్టీకి కార్యాలయం కరువు?
- ఎన్నికలు వచ్చినప్పుడు అద్దె భవనాలు? ఎన్నికల అనంతరం ఖాళీ భవనాలు?
- ఇప్పుడైనా కుంభం అనిల్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని నిర్మిస్తారా.. చరిత్రలో నిలిచి పోతారా?



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

చారిత్రాత్మకమైన భువనగిరి నియోజకవర్గానికి 1952 నుండి 2023 వరకు 18 సార్లు అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ప్రతి సారి జరిగిన ఎన్నికల్లో జాతీయ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అద్దె భవనాలు తీసుకొని ఎన్నికల ప్రచార కార్యక్రమాలు అంతేగాక సభలు సమావేశాలు నిర్వహించేవారు. ఎన్నికల అనంతరం అట్టి అద్దె భవనాలను ఖాళీ చేయటంతో బలమైన క్యాడర్ కలిగిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కేంద్రంలో కార్యాలయం లేక వివిధ మండలాల నుంచి వచ్చిన నాయకులు క్యాడర్ సమావేశాలు ఎక్కడ నిర్వహించుకోవాలో తెలియక, ఎన్నికల అప్పుడు తీసుకున్న భవనాలు ఖాళీ చేయడంతో పార్టీ కార్యాలయం లేక రోడ్లపైనే పచార్లుకొట్టుతూ కనిపించే సన్నివేశాలు కోకా కొల్లాలు.. తెలంగాణ ఉద్యమం అనంతరం 2014లో ఏర్పడ్డ టిఆర్ఎస్ పార్టీ అనంతరం రాజకీయ పార్టీగా ఏర్పడ్డ బి ఆర్ ఎస్ పార్టీ భువనగిరి నియోజకవర్గం కేంద్రంలో హైదరాబాద్.. హనుమకొండ జాతీయ రహదారి ఎడమవైపు సువిశాలమైన స్థలంలో చారిత్రాత్మక టిఆర్ఎస్ పార్టీ భవనాన్ని శాశ్వత ప్రాతిపదికన నిర్మించుకుంది. అదే విధంగా సిపిఐ (ఎం) పార్టీ తారకరామా నగర్ లో పేదలకు అసైన్ మెంట్ చేసిన ప్రభుత్వ భూముల్లో శాశ్వత ప్రాతిపదికన తమ పార్టీ కార్యాలయాన్ని నిర్మించుకోవడమే గాక కార్యాలయం మెయింటెనెన్స్ కోసం అద్దెలు వచ్చే విధంగా మడిగలను నిర్మించుకుంది. అదేవిధంగా భారతీయ జనతా పార్టీ తో పాటు సిపిఐ పార్టీలు కూడా తమ తమ కార్యాలయాలను ఏర్పాటు చేసుకున్నది. వారు పార్టీల పరంగా నిర్వహించే సమావేశాలతో పాటు పాత్రికేయుల సమావేశాలను నిర్వహించుకుంటుంది. ఇదిలా ఉండగా ఘన చరిత్ర కలిగిన జాతీయ కాంగ్రెస్ పార్టీ 1952లో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించారు, 1967, 1972 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ ని అత్యధిక మెజార్టీతో ఈ ప్రాంత ప్రజలు గెలిపించారు. 1978లో, బీబీనగర్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కొమ్మిడి నరసింహారెడ్డిని రెండుసార్లు గెలిపించారు వారు కూడా ఎన్నికల సమయంలో అద్దె భవనాలు తీసుకొని పార్టీ ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు తప్ప శాశ్వత ప్రాతిపదికన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని నిర్మించుకునేందుకు ఎటువంటి కృషి చేయలేదని కాంగ్రెస్ పార్టీ కేడర్ ఆరోపిస్తుంది. తదనంతరం టిడిపి పార్టీ ఆవిర్భావ అనంతరం ఎలిమినేటి మాధవరెడ్డి, ఆయన సతీమణి ఎలిమినేటి ఉమా మాదిరెడ్డిలు వరుస విజయాలు నమోదు చేసుకుంటూ ఈ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహించారు. నాలుగు దశాబ్దాల అనంతరం 2023లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి 22 వేల మెజార్టీతో విజయం సాధించిన విషయం తెలిసిందే. ఆయన కూడా మొదటిసారి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా విజయం సాధించి ఓటమి పాలైనప్పుడు కూడా, తదనంతరం జరిగిన ఎన్నికల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించేందుకు భువనగిరి నియోజకవర్గ కేంద్రంలో అద్దె భవనాలు తీసుకొని ప్రచార నిర్మించిన విషయం పాఠకులకు తెలిసిందే. అయితే ప్రతిసారి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భవనాలను అద్దెకు తీసుకొని ఎన్నికల నిర్వహించేవారు. ఎన్నికల అనంతరం ఎన్నికల ప్రచారం కోసం తీసుకున్న అద్దె భవనాలను ఖాళీ చేయడంతో భువనగిరి నియోజకవర్గ కేంద్ర పరిధిలో కలిగి ఉన్న నాలుగు మండలాల ప్రజలు నియోజకవర్గ కేంద్రానికి వచ్చే కాంగ్రెస్ నాయకులు, క్యాడర్ నిర్వహించుకునే సమావేశాల కోసం పార్టీ కార్యాలయం లేక, ఎన్నికల అప్పుడు పార్టీ కార్యక్రమాల నిర్వాణ కోసం తీసుకున్న అద్దె భవనాలు లేక ప్రభుత్వ విశ్రాంతి భవనం లో, ఇతరేతర ప్రదేశాలలో సమావేశాలు నిర్వహించుకుని వెళ్ళిపోతున్నారు. అంతేకాక భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఏర్పడిన అనంతరం కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థులుగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలు భువనగిరి నియోజక కేంద్రంలో పార్టీ కార్యాలయం లేకపోయినప్పటికీ కాంగ్రెస్ పార్టీ క్యాడర్ చిత్తశుద్ధితో వారి విజయం కోసం కృషి చేసిన విషయం తెలిసిందే. వారు కూడా ఎన్నికల సమయాల్లో అద్దె భవనాలు తీసుకున్నారే తప్ప శాశ్వత ప్రాతిపదికన ప్రభుత్వ, వక్ఫ్ బోర్డు స్థలాలను గుర్తించి పార్టీ కార్యాలయాన్ని నిర్మించడంలో విఫలమైనట్లు కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం ఎందరో నాన్ లోకల్ నాయకులను నాయకులుగా ఎదిగేందుకు సహకరించిన భువనగిరి పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రమైన యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో కలిగి ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించి పార్టీ కార్యాలయ నిర్మాణానికి నాందిపలకపోవడం తో కాంగ్రెస్ పార్టీ బలమైన కేడర్కు కార్యాలయం లేక వేలవల పోతున్నారు. ప్రస్తుతం సర్వే నెంబర్ 913లో కలిగి ఉన్న సుమారు 2 ఎకరాల వక్ఫ్ ప్రభుత్వ భూమి అన్యక్రాంత మౌతున్నది. భువనగిరి పట్టణ నడిబొడ్డులో కలిగి ఉన్న ఈ ప్రభుత్వ బోర్డ్ భూమిలో జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం తో పాటు, కులమతాలకు అతి పెద్ద నిర్వహించే మినీ ఫంక్షన్ హాల్ నిర్మిస్తే పేద ప్రజలతో పాటు పార్టీ కార్యక్రమాలు నిర్వహించేందుకు శాశ్వత ప్రాతిపదికన పార్టీ కార్యాలయాన్ని భువనగిరి ఎమ్మెల్యే కుమార్ రెడ్డి చొరవ తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ క్యాడర్ తో పాటు పేద ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## రెండో విడత రుణ మాఫీ నేడు!

(మొదటి పేజీ తరువాయి)..

ఉద్దేశంతో మంగళవారం పంపిణీకి శ్రీకారం చుడుతున్నారు. నేషనల్ ఇన్ఫర్మాటిక్ సెంటర్‌లో డేటా ప్రాసెసింగ్ సమాచారం ప్రకారం... లక్ష, లక్షన్నర మధ్య అప్పున్న రైతులు సుమారు 7 లక్షల మంది ఉన్నారు. వారికి రూ.6,500 కోట్లు సరిపోతాయని అంచనా వేశారు. రూ.6,500 కోట్లకు సంబంధించిన బిల్లులను సోమవారం సాయంత్రం ట్రెజరీకి సమర్పించారు. వ్యవసాయ శాఖ ప్రొసీడింగ్స్‌ను కూడా జారీ చేసింది. రైతులు, వారి ఖాతాలు, జమచేసే నిధుల వివరాలను ట్రెజరీకి అందజేసింది. మంగళవారం ఉదయానికి సర్వం సిద్ధం చేసి.. 11.45 నుంచి 12 గంటల మధ్య లాంఛనంగా నగదు బదిలీ ప్రారంభిస్తారు. కొంతమంది రైతులను అసెంబ్లీకి పిలిపిస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి వారికి డమ్మీ చెక్కులు పంపిణీ చేస్తారు. అదే సమయంలో జిల్లా కేంద్రాల్లో ఉన్న కలెక్టర్ కార్యాలయాల్లో జిల్లా కలెక్టర్లు రైతులకు రుణమాఫీ చెక్కులను పంపిణీ చేస్తారు. ఈ కార్యక్రమాన్ని రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేస్తారు. మరోవైపు కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రుణమాఫీ లబ్ధిదారులు, రైతులు, పార్టీ కార్యకర్తలతో సంబరాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. రెండో విడతలో అర్హులైన రైతుల జాబితాను మంగళవారం ఉదయమే వ్యవసాయ శాఖ వెల్లడించనుంది. మొదటి విడతలో రాష్ట్ర ప్రభుత్వం 11.50 లక్షల రైతులకు రూ. 6,099 కోట్లు విడుదల చేయగా... 11.32 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.6,014 కోట్లు జమ అయ్యాయి. సాంకేతిక కారణాలతో 17,877 ఖాతాలకు చెందిన రూ.84.94 కోట్లు రైతుల ఖాతాల్లో జమ కాలేదు. ఆర్‌బీఐ సూచించిన వివరాల మేరకు సాంకేతిక సమస్యలు సరిచేసి... ఆర్‌బీఐ నుంచి నిధులు వెనక్కిరాగానే తిరిగి ఆయా రైతుల ఖాతాల్లో జమ చేస్తామని ప్రభుత్వం వెల్లడించింది. ఇక వాణిజ్య బ్యాంకులకు అనుసంధానంగా ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు(సీడెడ్ సొసైటీలకు) సంబంధించిన రైతుల రుణ ఖాతాలపై తనిఖీలు పూర్తి చేశారు. ఈ నిధులను కూడా రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. మంగళవారం తర్వాత రెండు విడతల్లో కలిపి 18.50 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.12,600కోట్లను రుణమాఫీ కింద జమచేసినట్లు అవుతుంది. మూడో విడతలో లక్షన్నర నుంచి రెండు లక్షల మధ్య అప్పున్న రైతులకు ఆగస్టు నెలలో రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి కల్వకుర్తి సభలో తాజాగా ప్రకటించారు. మూడో విడతలో రైతుల సంఖ్య, అవసరమయ్యే నిధులురెండో విడతకు రెట్టింపు ఉండే అవకాశాలున్నాయి.

## శ్రీశైలం ప్రాజెక్టు గేట్లు ఎత్తివేత

(మొదటి పేజీ తరువాయి)..

28 గేట్లను ఎత్తి దిగువ శ్రీశైలం వైపు 1,48,000 క్యూసెక్కుల నీటిని విడిచిపెడుతున్నారు. శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం ఇంతే మోతాదులో కొనసాగితే మరిన్ని గేట్లను ఎత్తి నాగార్జునసాగర్ వైపు నీటిని వదిలే అవకాశాలు ఉన్నాయి.

### శ్రీశైలానికి పర్యాటకుల తాకిడి

శ్రీశైలం ప్రాజెక్టు గేట్లను ఎత్తుతున్న సమాచారం సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న పర్యాటకులు సోమవారం భారీగా శ్రీశైలం ప్రాజెక్టు వద్దకు చేరుకున్నారు. క్రస్ట్ గేట్లను ఎత్తి నీటిని వదిలే దృశ్యాలను తమ సెల్‌ఫోన్లు, కెమెరాల్లో బంధిస్తూ సందడి చేశారు. శ్రీశైలం ప్రాజెక్టు ఘాట్ రోడ్డు ట్రాఫిక్ జామ్ కావడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడాల్సి వచ్చింది.

## 'పవర్' లొల్లి

(మొదటి పేజీ తరువాయి)..



దాంట్లో వేల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని ఆరోపించారు. 18 శాతం లెస్‌కు ప్లాంటు నిర్మాణం జరిగే అవకాశమున్నా బెల్ సంస్థకు కాంట్రాక్టు ఇవ్వడం వెనుక మతలబు ఏంటని ప్రశ్నించారు. ఆ కాంట్రాక్టు వెనుక 8 వేల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని చెప్పారు. సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో విద్యుత్ తయారీ చేయాలనే నిబంధనలకు పాతరేసి ఇండియన్ బుల్స్ సంస్థ ఇచ్చిన సబ్ క్రిటికల్ టెక్నాలజీని వాడారని విమర్శించారు. దీనివల్ల ప్రజాధనం వృథా అయిందన్నారు. భద్రాద్రి ప్లాంటును కట్టాల్సిన చోట కట్టకపోవడం వల్ల ఇప్పుడు 16 మంది ఉన్నతాధికారులు జైలుకు పోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో విద్యుత్ కొనుగోళ్లు, ప్లాంట్ల నిర్మాణంపై విద్యుత్ కమిషన్ వేశామని మరోమారు స్పష్టం చేశారు. బీఆర్ఎస్ సభ్యులు ఎక్కడ తమ బాగోతం బయట పడుతుందో అన్న భయంతోనే అబద్ధపు ప్రచారాలు, సభను పక్కదోవ పట్టించడాలు చేస్తున్నారని విమర్శించారు. ఏదేమైనా విచారణ ఎదుర్కోవాల్సిందేనన్నారు. అతిగా మాట్లాడుతున్న జగదీశ్‌రెడ్డి గురించి తమ మంత్రి వెంకట్‌రెడ్డి అన్నీ చెబుతారన్నారు. బీఆర్ఎస్ సభ్యులు జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ.. పద్దులపై చర్చ పెట్టి ఉదయం 4:30 గంటల వరకు బుక్కులను ఇవ్వకపోవడం దారుణమని విమర్శించారు. ఈ అంశంపై జగదీశ్‌రెడ్డితో గొంతుకలిపి హరీశ్‌రావు పదేపదే ప్రస్తావించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు జోక్యం చేసుకుంటూ..హరీశ్‌రావు అలా మాట్లాడటం తగదని సూచించారు. సభను బుల్డోజ్ చేసే ప్రయత్నం చేస్తున్నారని తప్పుబట్టారు. తామేమీ అలా చేయట్లేదనీ, అన్నమాటమీద కట్టుబడి ఉన్నామని జగదీశ్‌రెడ్డి చెప్పారు. సభ నుంచి శనివారం రాత్రి చివరి అటెండర్ వెళ్లే దాకా ఉన్నాననీ, బుక్కులు మాత్రం రాలేదని తెలిపారు. సభకు తప్పుడు సమాచారం ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. శ్రీధర్‌బాబు మరోమారు జోక్యం చేసుకుంటూ 'బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏం చేశారో తప్పులు ఎంచుకుంటూ కూర్చుందామా? విద్యుత్‌పై చర్చకొనసాగిద్దామా?' అని సీరియస్ అయారు. దీంతో జగదీశ్‌రెడ్డి తన ప్రసంగాన్ని కొనసాగించారు. తెలంగాణలో ఇండ్ల మీద నుంచి విద్యుత్ లైన్లు లేకుండా చేశామని స్పష్టం చేశారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మాటల్ని తప్పుబట్టారు. పదేండ్ల కాలంలో విద్యుత్, సోలార్ ప్లాంట్ల విస్తరణ జరిగిన తీరును అంకెలతో వివరించారు. బెల్ సంస్థకు విద్యుత్ పరికరాల తయారీని ఇవ్వడాన్ని ఎలా తప్పుబడుతారని ప్రశ్నించారు. ఆ సంస్థ చైర్మెన్ ఏమైనా లంచాలు తీసుకుని ఇస్తారా? అని నిలదీశారు. చత్తీస్‌గఢ్ నుంచి తమ ప్రభుత్వం మూడు రూపాయల తొంభై పైసలకు యూనిట్ విద్యుత్‌ను కొనుగోలు చేస్తే ప్రస్తుత ప్రభుత్వం రూ.5.60 పైసలకు కొనుగోలు చేస్తున్న తీరును వివరించారు. అన్ని పవర్‌ప్లాంట్ల నిర్మాణాలను బెల్ సంస్థకు ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతిస్తామని ప్రకటించారు.

### హత్యకేసులు..దొంగతనం కేసుల్లో జగదీశ్‌రెడ్డి : మంత్రి వెంకట్‌రెడ్డి

పలు హత్య కేసుల్లో మాజీ మంత్రి జి.జగదీశ్వర్‌రెడ్డి ఏ2, ఏ3, ఏ6, ఏ7గా ఉన్నారనీ, పెంట్రోల్ బంకు నుంచి రూ.1.80 లక్షలను ఎత్తుకెళ్లారని ఆరోపించారు. అందుకే ఆయన నల్లగొండ జిల్లా నుంచి ఏడాది పాటు బహిష్కరణకు గురయ్యారన్నారు. ఎన్టీఆర్ ప్రభుత్వ హయాంలో కర్నాటక నుంచి దొంగతనంగా మద్యం తీసుకొచ్చి అమ్మిన కేసు ఇంకా మిర్యాలగూడ కోర్టులో నడుస్తున్నదని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్ హత్యకేసులోనూ అస్తం ఉందని ఆరోపించారు.

### నిరూపిస్తే ముక్కు నేలకు రాసి రాజీనామా చేస్తా: జగదీశ్‌రెడ్డి

వ్యక్తిగత విమర్శలేంటి అధ్యక్షా? అని బీఆర్ఎస్ సభ్యులు జగదీశ్‌రెడ్డి ప్రశ్నించారు. తనపై మంత్రి చేసిన ఆరోపణల్లో ఒక్కటి నిరూపణ చేసినా తన చైర్ నుంచి స్పీకర్ చైర్ వరకు ముక్కు నేలకు రాసుకుంట వెళ్లి రాజీనామా చేస్తాననీ, లేనిపక్షంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి రాజీనామా చేయాలని సవాల్ విసిరారు. చెత్తగాళ్లు చెత్త మాటలు మాట్లాడారనీ, వాటిని రికార్డుల నుంచి తొలగించాలని స్పీకర్‌ను కోరారు. జగదీశ్‌రెడ్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్ సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

## ఛత్తీస్‌గఢ్‌లో 14 మంది నక్సల్స్ లొంగుబాటు

ఛత్తీస్‌గఢ్ బీజాపూర్ జిల్లాలో సోమవారం 14 మంది నక్సలైట్లు భద్రత దళాల ముందు లొంగిపోయినట్లు పోలీసులు వెల్లడించారు. వారిలో ఒకరిపై లక్ష రూపాయల రివార్డ్ ఉంది. సీనియర్ కేడర్‌ల అత్యాచారాలు, 'అమానుష', 'డొల్ల' మావోయిస్ట్ సిద్ధాంతం పట్ల నిరాశ చెందామని పేర్కొంటూ నక్సలైట్లు బీజాపూర్‌లో పోలీసులు, సిఆర్‌పిఎఫ్ ముందు లొంగిపోయినట్లు బీజాపూర్ ఎస్పి జితేంద్ర కుమార్ యాదవ్ తెలియజేశారు. వారు మావోయిస్టుల ఉసూర్-పామెడ్, భైరామ్‌గఢ్, గంగలూర్ ఏరియా కమిటీల్లో క్రియాశీలురని ఆయన తెలిపారు. వారిలో 38 ఏళ్ల మహిళా కేడర్ మరుబడ్క గ్రామంలో క్రాంతికారి ఆదివాసీ మహిళా సంఘటన్ (కెఎఎంఎస్) సారథిగా చురుకుగా కార్యకలాపాలు సాగిస్తుంటుందని, ఆమెపై లక్ష రూపాయల రివార్డ్ ఉందని ఎస్పి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం లొంగుబాటు, పునరావాస విధానం ప్రకారం లొంగిపోయిన నక్సలైట్లకు సౌకర్యాలు కల్పిస్తారు.

## ట్రిపుల్ టెస్ట్ మస్ట్

### పూర్తయితేనే బీసీలకు 'స్థానిక' రిజర్వేషన్లు



హైదరాబాద్,: రాష్ట్రంలోని స్థానిక సంస్థలకు త్వరలో ఎన్నికలు నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల సంబంధిత అధికారులను ఆదేశించడంతో బీసీ రిజర్వేషన్లపై అనుమానాలు అలుముకున్నాయి. సుప్రీంకోర్టు మార్గదర్శకాలే ఇందుకు కారణమని స్పష్టమవుతున్నది. బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ఏమో గానీ సర్వోన్నత న్యాయస్థానం సూచించిన ట్రిపుల్ టెస్ట్ నిబంధనలను పాటించకుంటే ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు మినహా ఇప్పటికే అమలవుతున్న మిగతా అన్ని రిజర్వేషన్లూ ఊస్ట్ అయ్యే ప్రమాదం నెలకొన్నది. ట్రిపుల్ టెస్ట్ నిబంధనలను పాటించని పలు రాష్ట్రాల్లో స్థానిక ఎన్నికలను సుప్రీంకోర్టు ఇప్పటికే రద్దు చేయడాన్ని బట్టే పరిస్థితి ఎలా ఉన్నదో అర్థం చేసుకోవచ్చు. రాష్ట్రంలో ఇప్పటికీ ట్రిపుల్ టెస్ట్ ఆధారంగా రిజర్వేషన్ల స్థిరీకరణ జరగలేదు. అయినప్పటికీ త్వరలోనే స్థానిక ఎన్నికలను నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటిస్తుండటంతో బీసీ రిజర్వేషన్లపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతున్నది. అసలు ట్రిపుల్ టెస్ట్ నిబంధనలను పాటించకుండా రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికలను ఎలా నిర్వహిస్తుందన్న అంశం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగ బద్ధంగా రిజర్వేషన్లను కల్పిస్తున్నారు. బీసీలకు మాత్రం రాష్ట్ర ప్రభుత్వాలే నామమాత్రంగా రిజర్వేషన్లు కల్పిస్తున్నాయి. గతంలో లాటరీ ద్వారా, ర్యాండమ్‌గా అశాస్త్రీయమైన పద్ధతుల్లో బీసీలకు రిజర్వేషన్లను కల్పించడంతో న్యాయవివాదాలు తలెత్తడం పరిపాటిగా మారింది. ఈ నేపథ్యంలోనే ఓబీసీలకు అమలు చేస్తున్న రిజర్వేషన్లపై కర్ణాటకకు చెందిన కేఈ కృష్ణమూర్తి, మహారాష్ట్రకు చెందిన వికాస్‌రావు గవాళి కేసులో సుప్రీంకోర్టు ట్రిపుల్ టెస్ట్ పేరిట పలు మార్గదర్శకాలను జారీ చేసింది.

## సీఎంపై సభాహక్కుల నోటీసులిస్తం

- రేవంత్ సభను తప్పుదోవ పట్టిస్తున్నరు
- పదవులను విసిరికొట్టిన చరిత్ర మాది
- పదవుల కోసం పెదవులు మూసుకున్నది వారు
- రేవంత్ ఉద్యమంలో ఎక్కడ పాల్గొన్నారు?
- బీఆర్ఎస్ పని ఎప్పటికీ అయిపోదు
- ఎల్ఆర్ఎస్‌పై ఇచ్చిన మాట నిలబెట్టుకోండి
- మీడియాతో ఇష్టాగోష్ఠిలో హరీశ్‌రావు

హైదరాబాద్ : ప్రభుత్వం డిఫెన్స్‌లో పడిన మరుక్షణమే సీఎం రేవంత్‌రెడ్డి తనకుండే అధికారాన్ని ఉపయోగించి సభను తప్పుదోవ పట్టిస్తున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. ఒక అంశంపై చర్చ జరుగుతుంటే ఆ అంశానికి సంబంధంలేని అంశాన్ని తీసుకొచ్చి ఏదో ఒక కాగితం పట్టుకొని చదువుతూ సభను తప్పుదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు. మంగళవారం ఆయన అసెంబ్లీలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డితో కలిసి మీడియాతో ఇష్టాగోష్ఠి నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చర్చల సందర్భంగా సీఎం లేఖలను చూపుతూ, వాటిలోని విషయం మొత్తాన్ని చదవకుండా తనకు అనుకూలమైన అంశాలను మాత్రమే చదువుతూ అసలు విషయాలు దాచిపెడుతున్నారని మండిపడ్డారు. సభా నాయకుడిగా పదిమందికీ ఆదర్శంగా ఉండాల్సిన ముఖ్యమంత్రే మూడు అంశాల్లో సభను తప్పుదోవ పట్టించారని ఆగ్రహం వ్యక్తంచేశారు. సీఎంపై తాము వాయిదా తీర్మానం, సభా హక్కుల ఉల్లంఘన తీర్మానం నోటీసు ఇస్తామని తెలిపారు. 1) సాగునీటి అంశంపై చర్చ జరుగుతుండగా 'రిటైర్డ్ ఇంజినీర్లు సూచించిన లేఖ ఇది' అంటూ అందులోని అనుకూలమైన అంశాన్ని మాత్రమే సీఎం చెప్పారని హరీశ్‌రావు పేర్కొన్నారు. మేడిగడ్డ నుంచి డైరెక్ట్‌గా మిడ్‌మానేరుకు నీళ్లు తీసుకుపోవడం సాధ్యం కాదు, మధ్యలో ఎన్టీపీసీ ఉన్నది, బొగ్గుబావులు ఉన్నాయి, ఎలక్ట్రిసిటీ వైర్లు ఉన్నాయి. ఇక్కడి నుంచి నేరుగా మిడ్‌మానేరు దాకా తీసుకుపోవడం సాధ్యం కాదని రిటైర్డ్ ఇంజనీర్లు చెప్పారని తెలిపారు. దీనిని వదిలేసి 'అసలు మేడిగడ్డే ఫీజిబుల్ కాదు' అని రిటైర్డ్ ఇంజనీర్లు అన్నారంటూ సభను సీఎం తప్పుదోవ పట్టించారని మండిపడ్డారు. నేరుగా మేడిగడ్డ నుంచి నీళ్లను లిఫ్ట్ చేయటం సాధ్యం కాదన్నారు కాబట్టే అన్నారం, సుందిళ్ల బరాజ్‌లు కట్టి నీటిని ఎల్లంపల్లికి తెచ్చినట్టు వివరించారు. 2) విద్యుత్తు అంశంపై చర్చ సందర్భంగా కరోనాతో నష్టం, ఉదయ్ పథకం, 14వ ఆర్థిక సంఘం సిఫారసులు వంటి కారణాల వల్ల రూ.41వేల కోట్ల అప్పులు రాష్ట్రంపై పడ్డాయని సభ దృష్టికి తెచ్చేందుకు ప్రయత్నించినట్టు చెప్పారు. ఈ క్రమంలో వ్యవసాయ బోర్లకు, బావులకు మీటర్లు పెడితే కర్ణాటక, ఏపీ మాదిరిగా కేంద్రం నుంచి అదనంగా తెలంగాణకు రూ.30 వేల కోట్లు అప్పు తెచ్చుకునే అవకాశం ఉండేదని, కానీ తాము ప్రజలు, రైతుల స్థితిగతులను దృష్టిలో పెట్టుకొని వదులుకున్నట్టు తెలిపారు. ఈ సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి కల్పించుకొని 'మీరు మోటర్లకు మీటర్లు పెడ్తామని ఒప్పందం చేసుకున్నారు' అంటూ అధికారుల పేర్లు పదే పదే చదివారని తెలిపారు. కానీ అదే లేఖలోని 'అదర్ దేన్ అగ్రికల్చర్ కనెక్షన్స్' (వ్యవసాయేతర కనెక్షన్లు) అన్న పదాలను వదిలేశారని మండిపడ్డారు. సీఎం స్థాయిలో ఉన్న నాయకుడు ఒక పేరాగ్రాఫ్‌లో రెండు పదాలను ఎగరగొట్టొచ్చా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రే సభను తప్పుదారి పట్టిస్తే శాసనసభకు విలువ ఉంటదా? అని ప్రశ్నించారు. పాత మీటర్ల స్థానంలో స్మార్ట్ మీటర్లు పెట్టాలని, వ్యవసాయేతర కనెక్షన్లకు అని స్పష్టంగా ఉదయ్ ఒప్పందంలో ఉన్నదన్నారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. APTEL/2007/22828 CELL: 9948289066